WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
వరంగల్
శనివారం 07 సెప్టెంబర్ 2024
పేజీలు :8
హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం

# ప్రజలకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కొండా సురేఖ



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రజలకు అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ శుక్రవారం వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. హిందూ ధార్మిక, ఆధ్యాత్మిక ప్రపంచానికి గణేషుడు ప్రథమ పూజ్యుడని మంత్రి సురేఖ అన్నారు. సకల శాస్త్రాలకు అధిపతిగా, ఆటంకాలను తొలగించే విఘ్నేశ్వరుడిగా, బుద్ధికి, జ్ఞానానికి ఆరాధ్యుడిగా భక్తులు వినాయకుడిని పూజిస్తారని మంత్రి సురేఖ పేర్కొన్నారు. వినాయకుడు ఈ లోకాన్ని రక్షించేందుకుగాను ఏకదంతుడు, లంబోదరుడు, మహోదరుడు, వక్రదంతుడు, దూమ్రవర్ణుడు, వికటుడు, గజాననుడు, విఘ్నరాజుగా ఎన్నో అవతారాలెత్తాడని మంత్రి సురేఖ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ యేడాది వినాయకుని మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు మంత్రి సురేఖ ప్రకటించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి ఉత్సవ కమిటీలు, మండపాల నిర్వాహకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మంత్రి సురేఖ తెలిపారు. ప్రకృతిహితాన్ని కోరే వినాయక చవితి పండుగను పర్యావరణహిత గణపతుల ప్రతిమలను ప్రతిష్టించి పండుగకు సార్థకతను చేకూర్చాలని మంత్రి సురేఖ ప్రజలకు పిలుపునిచ్చారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర ప్రగతికి చేపట్టే కార్యక్రమాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తి కావాలని, ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు.

# మహిళలు మగవారి కంటే ముందంజలో ఉన్నారు

## మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడు సమాజం అభివృద్ధి చెందుతుంది

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 06, ప్రజా జ్యోతి.**

మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడు సమాజం అభివృద్ధి చెందుతుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ భీమారంలో గల ఏం టి ఆర్ గార్డెన్ లో గీతాంజలి మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమెన్ ఎంపవర్మెంట్ %డ% కల్చరల్ ఫెస్టివల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరైనారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రాంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు తమకు లభించే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. మహిళలు మగవారి కంటే కొన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని వారు ప్రస్తుత పరిస్థితుల్లో సృజనాత్మకత, కొత్త ఆలోచనతో సమాజంలో ముందుకు వెళున్నారన్నారు.ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా వెనుకంజ వేయకుండా తాము ఎంచుకున్న లక్ష్యం దిశగా అడుగులు వేయాలని, సమాజంలో ఉన్నత స్థానంలో నిలిచినపుడే మంచి గుర్తింపు లభిస్తుందన్నారు.

# నాలా విస్తరణ పనులను పరిశీలించిన కలెక్టర్ ప్రావీణ్య.

మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ చేసిన కలెక్టర్...

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 06, ప్రజా జ్యోతి.**



హనుమకొండ గుండ్ల సింగారంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలతో పాటు ఆ ఆవరణలో ఉన్న అంగన్వాడి పూర్వ ప్రాథమిక పాఠశాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య శుక్రవారం పరిశీలించారు. పాఠశాలలోని తరగతి గదులు, ఆవరణ పరిసరాలు, అంగన్వాడీ కేంద్రంలోని గదులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మధ్యాహ్నం భోజనం గురించి ఎలా ఉంటుందని వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు, నిర్వాహకులకు తెలియజేశారు. నాయీమ్ నగర్ వంతెన, నాలా విస్తరణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను ఈఈ రాజయ్య, ఇతర అధికారులు కలెక్టర్ కు వివరించారు.



# విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులది...





## మాజీ కుడా చైర్మన్ సుందర్ రాజ్..

హన్మకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 06, ప్రజాజ్యోతి..విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బృహత్తరమైన విద్యార్థులను భావి భారత పౌరులుగా, అటువంటి బాధ్యతలను నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులందరూ మన సమాజాన్ని ముందుకు నడిపించడంలో కీలక భూమిక పోషిస్తారని మాజీ కుడా చైర్మన్, మాస్టర్ జి విద్యాసంస్థల అధినేత సుందర్ రాజ్ తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ సుబేదారి హనుమకొండ ఆధ్వర్యంలో నిర్వహించిన టీచర్స్ డే వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ప్రస్తుత సమాజంలో గురువులు నిర్వర్తించవలసిన బాధ్యతలను గుర్తు చేశారు. నోబెల్ ప్రొఫెషన్ లో ఉన్నందుకు ఉపాధ్యాయులు అందరూ గర్వపడాలన్నారు. లయన్స్ క్లబ్ సుబేదారి హనుమకొండ ఆధ్వర్యంలో హనుమకొండలోని డ్రీమ్ ల్యాండ్ గార్డెన్స్ లో టీచర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో వివిధ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు ఏ వేమా రెడ్డి, తాళ్ళపల్లి గ్రేసమ్మ, రిజ్వానా యాస్మీన్, గోలి ఉషారాణి, డి. రఘు, ఏ. బుచ్చిరెడ్డి, కే . రవీందర్ రెడ్డి, సిరికొండ శ్రీలత, బుర్ర అశోక్, రాంగోపాల్ రెడ్డి తదితరులను, అలాగే ప్రైవేట్ పాఠశాలలలో పని చేస్తున్న ఉత్తమ గురువులు మహమ్మద్ ఖాజా ఫరీదుద్దీన్, అనంతుల సుమన్ తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సుబేదారి హన్మకొండ అధ్యక్షురాలు డాక్టర్. వీణా శ్రీనివాస్, సెక్రటరీ మహమ్మద్ సలీముద్దీన్, ట్రెజరర్ నరేందర్, జోనల్ చైర్మన్ సిరికొండ భాస్కర్ రావు, రీజినల్ చైర్మన్ జన్నపురెడ్డి రాజిరెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ సుబేదారి చార్టర్డ్ ప్రెసిడెంట్ నేతాని శ్రీనివాస్ రెడ్డి. అడ్మినిస్ట్రేటర్ బుచ్చిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ అనిల్, వైస్ ప్రెసిడెంట్ 2 కోటిని శ్రీనివాస్, బుర్ర అశోక్, చంద్రిక తదితర లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురవుతున్న ఆర్ అండ్ బి రోడ్డు స్థలం

## చోద్యంగా చూస్తున్న అధికారులు
## తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఐ డిమాండ్




కేసముద్రం, సెప్టెంబర్ 06(ప్రజాజ్యోతి):కేసముద్రం మండల కేంద్రంలో పొట్టి శ్రీరాములు సెంటర్ నుండి జ్యోతిరావు పూలే సెంటర్ వరకు ఉన్నటువంటి ఫ్లైఓవర్ సంబంధించిన ఆర్ అండ్ బి రోడ్డు ఆక్రమణకు గురవుతుందని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరిశేఖర్, మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ఫ్లైఓవర్లు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా చొప్పరి శేఖర్, మంద భాస్కర్ మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రయాణికుల నిమిత్తం రోడ్డుకు విస్తరణ చేయాల్సిన అవసరం ఉన్నందున ప్రభుత్వం స్థలం కేటాయించడం జరిగిందన్నారు. ఇట్టి స్థలాన్ని కొంతమంది ఆక్రమణ గురిచేస్తూ నిర్మాణం చేపడుతున్న సంబంధిత అధికారులు చోద్యంగా చూస్తున్నారు తప్ప చర్యలు తీసుకోకపోవడం లోపల ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇంత జరుగుతున్న కళ్ళున్న కబోది లాగా వ్యవహరిస్తున్న అధికారుల తీరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ భూమి ప్రజల కోసమా లేక వ్యాపారస్తుల కోసమా అని అన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎస్కే ఇమామ్ ,జన్ను రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్తులో ప్రయాణికుల నిమిత్తం రోడ్డుకు విస్తరణ చేయాల్సిన అవసరం ఉన్నందున ప్రభుత్వం స్థలం కేటాయించడం జరిగిందన్నారు. ఇట్టి స్థలాన్ని కొంతమంది ఆక్రమణ గురిచేస్తూ నిర్మాణం చేపడుతున్న సంబంధిత అధికారులు చోద్యంగా చూస్తున్నారు తప్ప చర్యలు తీసుకోకపోవడం లోపల ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇంత జరుగుతున్న కళ్ళున్న కబోది లాగా వ్యవహరిస్తున్న అధికారుల తీరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ భూమి ప్రజల కోసమా లేక వ్యాపారస్తుల కోసమా అని అన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎస్కే ఇమామ్ ,జన్ను రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం
## అందజేశానా ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి

జనగామ జిల్లా సెప్టెంబర్ 05(ప్రజాజ్యోతి:గత కొద్ది రోజులుగా అధిక వర్షాలతో దెబ్బతిన్న రోడ్లు, వంతెనలను గుర్తించి వెంటనే అట్టి రోడ్లను మరియు వంతెనలను మరమ్మత్తులు చేపట్టాలని అలాగే దెబ్బతిన్న ఇళ్ళను గుర్తించి, పంటలు నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి వారికి ద క్క వలసిన పరిహారాలను వెంటనే అందే విధంగా చర్యలు చేపట్టాలని జనగామ నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి బిఆర్స్ పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు మరియు కార్యకర్తలతో కలసి జనగామ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారుఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్ జనగామ నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే డా పల్లా రాజేశ్వర్ రెడ్డి సమక్షంలో సమీక్షా సమావేశం నిర్వహించి తగు సూచనలు జారి చేశారు.



## గణేష్ మండపాలు ఏర్పాటుకు తప్పనిసరి పోలీసులు అనుమతి తీసుకోవాలి.
### ఎస్సై శ్రవణ్ కుమార్.




రాయపర్తి మండలం సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి.:గణేష్ ఉత్సవ కమిటీ వారికిరాయపర్తి పోలీసుల సూచనలు .గణేష్ మండపాల ఏర్పాటుకు స్థానిక పోలీస్ స్టేషన్ లో తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి ఎస్సై శ్రవణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరోడ్ మీద లేదా ప్రజలు నడిచే దారిలో ఇరుకైన వీధుల్లో విగ్రహాలు ఏర్పాటు చేయరాదనీ.మండపం వద్ద కనీసం ముగ్గురు వలంటీర్లు 24 గంటలు అందుబాటులో ఉండాలి అనిగణేష్ మండపం వద్ద నిర్వహించే వాలంటీర్ల పేర్లను మండపం వద్ద ఒక పుస్తకంలో నమోదు చేయాలి అనిమండపాలను గాలి, వానకు కూలిపోకుండా పకడ్బందీగా నిర్మించాలి.మండపం లో ఎలాంటి మండే పదార్థాలు టపాకులు ఉంచరాదు అన్నారు. నవరాత్రులు ముగిసేంతవరకుమండపం పక్కన ఒక డ్రమ్ము లో నీటిని అందుబాటులో వుంచాలి అనిమండపం వద్ద కేవలం చిన్నపాటి ఒకటి లేదా రెండు బాక్సులను మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి. డీజేలకు అనుమతి లేదు.చిన్న బాక్సులు/ మైకు కొరకు స్థానిక ఎసిపి గారి అనుమతి తప్పకుండా తీసుకోవాలి.మండపం ఏర్పాటు చేసిన స్థలం యొక్క యజమాని అనుమతి మరియు విద్యుత్ శాఖ వారి అనుమతి తప్పకుండా తీసుకోవాలి.అధిక శబ్దం వచ్చేలా పాటలు పెట్టరాదు. అలాగే, భక్తి పాటలను మాత్రమే ప్లే చేయాలి.రాజకీయ ప్రసంగాలు/స్లోగన్స్ లేదా ఏ వ్యక్తిని/వ్యక్తుల సమూహాన్ని రెచ్చగొట్టేలా లౌడ్ స్పీకర్లనుఉపయోగించకూడదు.మండపం వద్ద మద్యపానీయాలు, జూదం లేదా ఏదైనా ఇతర చట్టవిరుద్ధమైన మరియు సంఘ వ్యతిరేక పనులకు అడ్డగా ఉపయోగించరాదుమండపం పైకప్పును టార్పాలిన్లతో కప్పాలి. జంతువులు మండపాలలోకి ప్రవేశించకుండా ఉండాలిమండపాలు వద్ద నిర్వాహకులు తప్పనిసరిగా సీసీటీవీలు అమర్చుకోవాలి ఏదైనా అత్యవసరం నిమిత్తం డయల్ 100కు లేదా స్థానిక పోలీసులను సంప్రద?

# నూతన తహసిల్దారుగా కల్వల సత్యనారాయణ,




శాయంపేట సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి : మండల నూతన తాసిల్దారుగా కల్వల సత్యనారాయణ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు పరకాల డివిజన్ ఎఫ్ సి ఐ లో డిప్యూటీ తాసిల్దార్ గా పనిచేసిన సత్యనారాయణ ప్రమోషన్ పై శాయంపేట తాసిల్దారుగా వచ్చారు. ఇక్కడ తాసిల్దార్ గా విధులు నిర్వహించిన జె సుభాషిని హనుమకొండ ఆర్డీవో కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. కొత్తగా వచ్చిన తహసిల్దార్ కి కార్యాలయ సిబ్బంది పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు. సిబ్బంది ఒకరికొకరు సమన్వయంతో పనిచేసి కార్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రభావతి, ఎమ్మార్వై శరత్ కుమార్ ఆర్ ఐ రమేష్ సీనియర్ అసిస్టెంట్ అచ్చారావు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



టేకుమట్ల సెప్టెంబర్ 06 ప్రజాజ్యోతి న్యూస్ : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సీడ్స్ ఉద్యోగికి 4,45,000 ఆర్థిక సాయం చేసిన వివిధ తోటి సీడ్స్ ఉద్యోగులు ఆర్గనైజర్స్ మండలంలోని సోమన పల్లిగ్రామానికి చెందినఉద్ధమారి తిరుపతిఇటీవలరోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.తనుఒక ప్రైవేటుసీడ్ కంపెనీలో ఉద్యోగంచేస్తూ ఉన్నాడు,తనతోపాటు పనిచేసేవివిధసీడ్స్ కంపెనీఉద్యోగులు, ఆర్గనైజర్స్, ఓఅందరూ కలిసి తమవంతు ఆర్థికసహాయంగా మృతు డూతురుఉద్దమారిఆద్యశ్రీ పేరు మీదబ్యాంకులో 4,45,000 వేల రూపాయలు ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు. అలాగేఅదనంగా ఖర్చుల కోసం 30,000/- రూ...నగదును మృతునిభార్యకు అందజేశారు. ఎలాంటి కష్టకాలంలోఅయినా వారి కుటుంబానికి అండగాఉంటా మని తోటి వివిధ సీడ్ ఉద్యోగులు ఆర్గనైజర్స్ తెలిపారు.

## ప్రవేట్ ల్యాబ్ లు, క్లినిక్ లను తనిఖీ చేసిన డిప్యూటీ డిఎం&హెచ్ఓ




వాజేడు, ప్రజాజ్యోతి: ములుగు జిల్లా వాజేడు మండలంలోని ప్రైవేట్ క్లినిక్ లను, రక్త పరీక్ష కేంద్రాలను డిప్యూటీ డిఎంహెచ్ఓ క్రాంతి కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. మండలంలోని జగన్నాధపురం, ధర్మవరం గ్రామాలలోని ఆర్ఎంపీ క్లినిక్ లను తనిఖీ చేసి పేషెంట్లకు అధిక మోతాదులో డోసులు వేయవద్దని, వారి నుండి అధిక డబ్బులు వసూలు చేయొద్దని, ప్రమాద స్థాయిలో వచ్చిన రోగులను ప్రభుత్వ వైద్యశాలకు తరలించాలని ఆర్ఎంపీలకు సూచించారు. అధిక మోతాదులో పేషంట్ల నుండి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ప్రైవేట్ ల్యాబ్ లలో ఏమేమి పరీక్షలు నిర్వహిస్తున్నారని ఆరా తీసి, ఏ వ్యాధులు ఎక్కువగా వస్తున్నయని, ఎంతమందికి పరీక్షలు చేస్తున్నారని నిర్వాహకులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వాజేడు మండల కేంద్రంలోని ఇంటింటి సర్వే కార్యక్రమంలో పాల్గొని సీజనల్ వ్యాధులు ప్రభలే ప్రభావం ఉన్నందున ప్రతి ఒక్కరూ మంచినీటిని వేడి చేసి చల్లారాక త్రాగాలని, ఇంటి పరిసరాల చుట్టూ పిచ్చి మొక్కలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిలువ ఉన్న నీటిని పారబోయాలని, లార్వా పెరగకుండా చూసుకోవాలని, దోమ తెరలను తప్పనిసరిగా వాడాలని సూచించారు. అలాగే ప్రగల్లపల్లి సబ్ సెంటర్ లో పల్లె దావఖాన డాక్టర్ జ్ఞానస ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి గర్భవతులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ సెంటర్ యూనిట్ అధికారి వాసం నరసింహారావు, హెల్త్ సూపర్వైజర్ లు వెంకటరమణ, కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ శేఖర్, ఏఎన్ఎం లు నాగేంద్రకుమారి, సత్యా, నాగమణి, లత కుమారి, ఛాయాదేవి, కన్యాకుమారి, రాజేశ్వరి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవాలను పురస్కరించుకొని సిపిఎం జెండా ఆవిష్కరణ






పాలకుర్తి సెప్టెంబర్ 06( ప్రజా జ్యోతి ): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటపక్షోత్సవా లను పురస్కరించుకొని శుక్రవారం మండలం లోని పాలకుర్తి.గూడూరు. తిరుమలగిరి.దర్దపల్లి గ్రామాలలో సిపిఎం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న. మండల కార్యదర్శి మాచర్ల సారయ్య పాల్గొని మాట్లాడుతూ అమరవీరుల యాదిలొ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్స వాలలో సెప్టెంబర్ 10న వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని జయప్రదం చేయాలని భూమికోసం. వెట్టి చాకిరి విముక్తి కోసం ఆనాడు నైజాం రాచరికాన్ని దొరల పెత్తనాన్ని పేదలపై దోపిడి విధానానికి వ్యతిరేకంగా సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఫలితంగా తెలంగాణ ప్రాంతాల్లో దొరల భూస్వాముల వద్ద అక్రమంగా ఉన్న భూములు పది లక్షల ఎకరాల భూములను గుంజి కమ్యూనిస్టులు పేదలకు పంచారన్నారు. ఆ పోరాటంలో 4,000 మంది అమరులైన వారి ఆశయా లను సిపిఎం పార్టీ ముందుకు తీసుకుపోతుందని అన్నారు. సాయుధ పోరాట పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాలలో సాయుధ పోరాట అమరవీరులను స్మరించు కుంటూ పోరాట పక్షోత్సవాల కార్యక్రమాలను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మాసంపల్లి నాగయ్య, బెల్లి సంపత్, ముసుకు ఇంద్రారెడ్డి, పనికిరా భాస్కర్, నాయిని శ్రీను, మచ్చ పాడు సోమన్న, చిరంజీవి, షేర్ సమ్మయ్య, ఎండి మైబు, ఎండి అబ్బాస్, ఎండి గుంశ, ఏనుగతల రాజు, జీడి శ్రీను, కార్పోతుల రాజు, వేల్పుల కొమురయ్య, కుమార్, సాంబాజి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి విగ్రహాలను పూజిద్దాం..పర్యావరణాన్ని కాపాడుదాం..

### పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
### ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం అభినందనీయం తహసీల్దార్ తాళ్లూరి దామోదర్
### ఎస్సై మురళీధర్ రాజ్




కేసముద్రం,సెప్టెంబర్06:(ప్రజాజ్యోతి:మట్టిగణపతిగ్రహాలనుపూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదామని, తహసీల్దార్ తాళ్లూరి దామోదర్, ఎస్సై మురళీధర్ రాజ్ అన్నారు. కేసముద్రం స్టేషన్ సరస్వతి జ్యువెలర్స్ ఆధ్వర్యంలో 500 మట్టి వినాయక విగ్రహాలను తహసీల్దార్, ఎస్ఐ చేతులమీదుగా శుక్రవారం నాడు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్, ఎస్సై లు మాట్లాడుతూపర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మట్టి వినాయక విగ్రహాల వల్ల జల కాలుష్యం కాకుండా నివారించవచ్చని అన్నారు. గత 20 ఏళ్లుగా సరస్వతి జ్యువెలర్స్ వారు ప్రజలకు ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ఈ వినాయక చవితి ఉత్సవాలను మట్టి విగ్రహాలతోనే జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సరస్వతి జ్యువెలర్స్ యజమాని తంగెళ్లపల్లి భాస్కర్, తంగెళ్లపల్లి నందయ్య, వోలం చంద్రశేఖర్, తవిడిశెట్టి లక్ష్మయ్య, బెజ్జం ప్రేమ్ కుమార్, చింతా కరుణాకర్, సామల నర్సయ్య, వెంకటేశ్వర్లు, రాపోలు శంకరయ్య,నల్లకిరణ్, జక్కుల కొమురయ్య, బేతు సుధాకర్ పాల్గొన్నారు.

## నేరెళ్ల తిరుపతి గౌడ్ కు ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే



టేకుమట్లసెప్టెంబర్ 6 ప్రజా జ్యోతిన్యూస్ : మండలంలోని ఎంపేడు గ్రా మానికి చెంది ననేరెళ్లతిరుపతి గౌడ్ ప్రమాదవశాత్తు కాలువిరగగా ఆపరేషన్ చేయాలని డాక్టర్లు సూచిం ఓచడంతో డబ్బులులేక ఇంటివద్ద ఇబ్బ ందిపడ డానాన్ని గమనించినకాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు కోటగి రిసతీష్ గౌడ్ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు దృష్టికితీసుకవెళ్లగా ఎమ్మెల్యే హైదరాబాదులోని నిమ్స్ వైద్యులతో మాట్లాడిఆపరేషన్ కు అ య్యేఖర్చుల కోసం లక్షరూపాయల ఎల్.ఓ.సి బాధితుడు నేరెళ్ల తిరుప తిగౌడ్ కు అందజేశారు.ఆపరేషన్ కి సహాయంచేసిన ఎమ్మెల్యేగండ్ర సత్యనారాయణరావు కి అలాగే కోటగిరిసతీష్ గౌడ్ కి కృతజ్ఞత లుతె లిపారు. ఈ కార్యక్రమంలో మాజీజడ్పిటిసిపులి తిరుపతిరెడ్డి,తిప్పిరెడ్డి కృ ష్ణారెడ్డి, కూరవెంకట్రాజిరెడ్డి,గొల్లపల్లి వెంకటేశ్వర్లు, వంగప్రభాకర్, కు మారస్వామి, బోనగిరితిరుపతి, అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు కూలిన ఇల్లు



మహాముత్తారం,సెప్టెంబర్ 6. ప్రజాజ్యోతి: మండలంలోని యమన్ పల్లి గ్రామపంచాయతీకి చెందినరత్నం సమ్మయ్య ఇల్లు గత నాలుగు రోజులు నుండి కురుస్తున్న భారీ వర్షాలకు కూలిపోయింది.ఇల్లు కూలిన సమయంలో కుటుంబ సభ్యులు ఇంట్లో నిద్రిస్తు న్నారు. అతను భార్య గమనించి ఇరుగు పొరుగు వారికి తెలియజేయగా సమ్మయ్యను బయటకు తీశారు.ఈ ఘటనలో ఎవరికి ప్రమాదం కాలేదు.సమ్మయ్య వికలాంగుడు.రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితిలో కుటుంబం ఉంది.అధికారులు స్పందించి వికలాం గుడైన తానకు తగిన ఆర్థి క సాయం అందించగలరని ప్రభుత్వాన్ని కోరారు.

# సాయుధ పోరాట రైతాంగ అమరుల ఆశయాలను ముందుకు తీసుకుపోతాం

**సాయుధ పోరాటంలో గ్రామాల్లో అమరుల స్థూపాలే నిదర్శనం**
**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చుంచు. విజేందర్,**
**సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ.వెంకటేష్**



బచ్చన్నపేట సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి):వీర తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు చుంచు విజేందర్, సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, అన్నారు. శుక్రవారం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పోచన్నపేట నక్కవానిగూడెం పడమటి కేశవాపురం, లింగంపల్లి, మనసాన్పల్లి,సాల్వాపురం, మల్లు స్వరాజ్యం,కాలనీ గ్రామాలలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ అమరులను స్మరించు కుంటూ స్థూపాలకు నివాళులు అర్పిస్తూ ఎర్రజెండాలను ఎగురవేశారు ఈ సందర్భంగా. వారు మాట్లాడుతూ. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొనని ఆ పోరాటానికి సంబంధంలేని బిజెపి పార్టీ హిందూ ముస్లింల మధ్య జరిగిన కొట్లాటగా వక్రీకరించే ప్రయత్నం చేస్తుందని ఈ ప్రయత్నాలు తిప్పి కొట్టడంలో సిపిఎం పార్టీ ముందుండి పోరాడుతుందని ఆ పోరాటంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో అనేక గ్రామాలలో అమరుల స్థూపాలే నిదర్శనమని అన్నారు ఈ సందర్భంగా పోచన్నపేట గ్రామంలో బండవరం హనుమయ్య కేసిరెడ్డిపల్లి గ్రామంలో ఎడబోయిన సాయి రెడ్డి చల్లా నర్సిరెడ్డి శ్రావణ బోయిన లక్ష్మయ్య పడమటి కేశవాపురం గ్రామంలో పందరి వీరి తెలంగాణ సాయుధ పోరాట వీరుల స్థూపాలకు ఘనంగా ఆ గ్రామాల శాఖ కార్యదర్శులు పార్టీ సభ్యులు ప్రజలు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సిపిఎం పార్టీ నాయకులు రావుల రవీందర్ రెడ్డి, మహంకాళి జనార్దన్, ఎడబోయిన రవీందర్ రెడ్డి, బైరగోని బలరాములు, బండకింది బాలనారాయణ, తాడూరి వెంకటమ్మ, చింతపండు కిష్టయ్య, తాడెం రాములు, బోడపట్ల బాలరాజు, బండి నరసింహులు, గజ్వేల్ రమేష్,రామగళ్ళ అశోక్, కిష్టయ్య, గోల్కొండ ఈదమ్మ, సులోచన, నాగమణి, సంధ్యారాణి, నవనీత, మమత, నిర్మల, సంపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు అవగాహ



వాజేడు, ప్రజాజ్యోతి: గణేష్ ఉత్సవాలను సామరస్యంగా జరుపుకోవాలని మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని ఉత్సవ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో మండల తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ విజయ, వాజేడు ఎస్ఐ హరీష్ లు పాల్గొని గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు అవగాహన కల్పించారు. మండలంలోని గణేష్ ఉత్సవ మండపాల వద్ద రాత్రి 10 గంటలు దాటితే డీజే లు బంద్ చేయాలని, అలాగే ఈ నవరాత్రులను ఎలాంటి గొడవలు లేకుండా సామరస్యంగా జరుపుకోవాలని, గణేష్ నిమజ్జనం సమయంలో పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ హరీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటి రాహుల్ చంద్రవర్మ, ఆర్ఐ కుమారస్వామి, మండలంలోని గ్రామపంచాయతీల సెక్రెటరీలు, మండలంలోని గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలి





## - సీజనల్ వ్యాధులను అరికట్టాలి
## - డిఎం&హెచ్ఓ డాక్టర్ వెంకటరమణ

పర్వతగిరి, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి) : వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ పర్వతగిరి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అమలవుతున్న ఆరోగ్య కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసిబ్బందితో సమావేశమై అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలను అందించాలని సూచించారు. ప్రస్తుతం వర్షాలు విస్తృతంగా కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని దీనికిగాను మండల పరిధిలోని సంబంధిత అధికారులను సమన్వయం పరుచుకొని వ్యాధి నిరోధక కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. అనంతరం మండల పరిధిలోని గోపనపల్లి గ్రామంలో నమోదైన డెంగ్యూ వ్యాధిగ్రస్తురాలు ఇంటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. గ్రామంలో చేపడుతున్న ఆంటీ లార్వెల్ ఆపరేషన్,పైరిత్రం స్ప్రేను పరిశీలించారు. సాయంత్రం గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో ఫాగింగ్ చేయాలని సూచించారు. గ్రామంలో చేపట్టిన వైద్య శిబిరాన్ని సందర్శించి వైద్య సిబ్బంది ఇంటింటి జ్వర సర్వే చేపట్టి జ్వర పిడుతుల నుండి రక్త నమూనాలు సేకరించి మందులను పంపిణీ చేయాలని అన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అన్నారు. కాచి చల్లార్చి వడబోసిన నీటినే తాగాలని సూచించారు, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను తినకుండా తాజాగా చేసుకున్న వేడిగా ఉన్న పరిశుభ్రమైన ఆహార పదార్థాలను సేవించాలని తద్వారా సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం&హెచ్వో డాక్టర్ ఎన్ గోపాల్ రావు, మండల వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ రాజ్, ఇంచార్జ్ ఏఎంఓ మాడిశెట్టి శ్రీనివాస్, సబ్ యూనిట్ ఆఫీసర్ యాదయ్య, హెచ్ఇఓ మూసా మహమ్మద్, హెల్త్ సూపర్వైజర్ సదానందం, ఫార్మసీస్ట్ రాజేందర్, పిహెచ్ఎన్, హెచ్ వి వసంత, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధుల నియంత్రణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ...

## - డిఎంహెచ్ఓ రవీందర్



బచ్చన్నపేట, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి): వర్షాకాలం సీజన్ వ్యాధుల నియంత్రణలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా సిబ్బందిపై చర్యలు తప్పవని డీఎంహెచ్ ఓ రవీందర్ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని జరిగిన వైద్య సిబ్బందితో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం సీజన్ వ్యాధుల పట్ల గ్రామాలలో నర్సులు ఆశా వర్కర్లు సమిష్టిగా పనిచేసినచో మలేరియా, డెంగు లాంటి వ్యాధులను ముందస్తుగా అరికట్టవచ్చు అన్నారు. పలు గ్రామాలనుండి డెంగ్యూ వ్యాధులు గతంలో కన్నా ఎక్కువ నమోదు అయ్యాయని అన్నారు. ఆస్పత్రుల్లో అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య కేంద్ర అధికారి డాక్టర్ శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ వీరాంజనేయులు, డాక్టర్లు సృజన, మానస, ప్రసన్న , కృష్ణ, రాములు, వైద్య సిబ్బంది అరుణ ,కుమారి, శ్రీనివాస్ పలు గ్రామాల నర్సులు పాల్గొన్నారు.

# రైతాంగ సాయుధ పోరాట బహిరంగ సభను జయప్రదం చేయండి.





## .....సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్.

స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 06 ( ప్రజాజ్యోతి ) :- ఇప్పగూడెం గ్రామంలో శుక్రవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పక్షోత్సవాలను పురస్కరించుకొని గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి తోడంగల(కోతి)సోమయ్య సతీమణి తోడంగల లచ్చుమ్మ ఎర్రజెండాను ఆవిష్కరించారు.బండెనక బండికట్టి పదహారు బండ్లుకట్టి ఏ బండ్లె పోతవుకొడుకో నైజామునసర్కరోడ నీగోరిక డతం కొడుకో నైజాము సర్కరోడ అని సాగిన వీర తెలంగాణా విప్లవ రైతాంగ పోరాటం నేటికి 76 వసంతాలు పూర్తిచేసుకుంటున్నది. నాటి నైజాముదేశముఖ్ దొరలు జమీందారులు పెత్తందారులకు వ్యతిరేకంగా ప్రజలు ఉవ్వేత్తున కదిలారు. మనదేశానికి స్వాతంత్ర్యము 1947 ఆగష్టు 15న వచ్చినా మన తెలంగాణాకు మాత్రం రాలేదు. తెలంగాణా నైజం నిరంకుశ ఉక్కుభూట్ల క్రింద నలిగిపోయింది. దొరలు, భూస్వాములు ప్రజలను అనేకరకాలుగా హింసించేవారు. చిత్రహింసలకు గురి చేసేవారు. విస్నూర్ దేశ్ముఖ్ రాపాక రాంచంద్రారెడ్డి కొడుకు బాబుదొర మహిళలను అనేక రకాలుగా హింసకు గురి చేసే వారని తెలిపారు . పెత్తందారులు ప్రజలకు కూలీ ఇవ్వకుండా వెట్టిచాకిరీ చేయించు కున్నారు. ఎదురు తిరిగాన వారికి మరణము తప్పదు. ఈ నైజాందోపిడి వ్యతిరేకంగా 1947-49 మధ్యకాలంలో ప్రజలు ప్రజాఉద్యమం ఉవ్వేత్తున రగిలింది. బానిసలుగా గురైనవారు బందూకులు పట్టింద్రు. పుచ్చలపల్లి సుందరయ్య దేవులపల్లి వెంకటేశ్వర్లు, రావి నారాయణరెడ్డి, బీంరెడ్డి నర్సింహారెడ్డి, మద్దికాయల ఓంకార్, మల్లు స్వరాజ్యం, నల్ల నర్సింహులు, దొడ్డి కొమురయ్య, చాకలి అయిలమ్మ వీరి నాయకత్వాన ప్రజలు పెద్దఎత్తున కదిలారు. ఆంధ్ర మహా సభ ఏర్పాటుచేసి ప్రజలను చైతన్యవంతం చేశారు. బాంచెన్ దొర అన్నచేతులతో బందూకులు పట్టించారు. వెట్టిచాకిరీ చేసిన చేతులతో వడిసెలు పట్టించారు. ఖబర్ధార్ నైజాం అంటూ దున్నేవానికే భూమి అని గర్జించారు.మహెరీజ్వలంగా సాగినా ఈ పోరాటంలో కుల, మత, ప్రాంతీయ భాషా అనే తేగా లేకుండా వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తు చేశారు . రజాకర్లు, మిల్టి ఎంతోమంది నాయకులను, ప్రజలను కాల్చి చంపారు. ఈ పోరాటంలో మన ప్రాంతం వారు కూడా ముందుకు కదిలి తుపాకులు పట్టారు. కమ్యూనిస్టు కొమురయ్య, ఎర్రెడ్డి క్రిష్ణారెడ్డి, న్యాయం లింగారెడ్డి, తొడెంగల సోమయ్య (కోతి), మంగళి మల్లయ్య, ములుకుంట్ల చంద్రయ్య, కొలిపాక చంద్రయ్య, కుమ్మరి గురువయ్య, ఎరుకల కొమురయ్య తదితరులు ఎర్ర జెండాలు చేతభూని దొరరలకు వ్యతిరేకంగా ముందుకు సాగారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాల చేత లిఖింపడింది. ఇంతటి పోరాటాల చరిత్రను నేడు కొందరు వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు . ఈ పోరాటానికి సంబంధం లేని వారు కూడా మీమే పోరాటం చేసామని చెప్పి కులం, మతం, రంగు పూసి గోప్పలు చెప్పుకుంటున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చినా కుడా రైతాంగ సాయుధ పోరాటాన్ని అధికారికంగా నిర్వహించే స్థితి లేదు. ఒక వైపు ఐలమ్మను దొడ్డి కొమురయ్యను పొగుడుతూనే మరొక వైపు నిజామును కీర్తిస్తున్నారు నేటి పాలకులు. ఇలాంటి తరుణంలో నేటి సమాజానికి తెలంగాణ రైతాంగ పోరాట వారసులెవరో తెలపడంకోసం ప్రజానాట్య మండలి రాష్ట్ర కమిటి కృషి చేస్తున్నది. రాష్ట్రం నుండి 35 మంది కళాకారులతో వీర తెలంగాణ నాటిక, కళారుపాలు ప్రదర్శనలు ఇస్తుంది. ఇందులో భాగంగానే ఈ నెల 10వ తేదిన మన ఇప్పగూడెం గ్రామంలో గ్రామ పంచాయతీ దగ్గర భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నారు. ప్రజాస్వామిక వాదులు మేధావులు, విద్యార్థులు, యువత, రైతులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కోడెపాక యాకయ్య గ్రామ కార్యదర్శి గట్ల మల్లారెడ్డి అక్కపల్లి గూడెం, కోమటిగూడెం పార్టీ బాధ్యులు యర మోహన్ మారబోయిన మల్లయ్య మండల కమిటీ సభ్యులు కుర్ర ఉప్పలయ్య దైద రాములమ్మ, పోలాసు పరమేష్, శాఖ కార్యదర్శులు పోలాసు కిష్టయ్య, పొగాకు యాదగిరి, తొడెంగల ఐలయ్య, రామగొని సతీష్, చట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతిని పూజించాలి

## - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ సిటీ, సెప్టెంబర్ 06(ప్రజాజ్యోతి) : పర్యావరణాన్ని పరిరక్షించే మట్టి వినాయ కులను పూజించాలని జిల్లా కలెక్టర్ డా సత్య శారద పిలుపు నిచ్చారు. శుక్రవారంవరంగల్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత పాల్గొని వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మట్టి విగ్రహాలతో గణపతి పూజలు చేసుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వపరంగా చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడం మన అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ప్రజలకి తెలిపారు . పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాకు 2,000 మట్టి విగ్రహాలు సరఫరా చేయడం జరిగిందని వివిధ ఏరియాలో కూడా ప్రజలకు మట్టి విగ్రహాలు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వివిధ రకాల రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాల వల్ల ఏర్పడిన కాలుష్యంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లనుందని, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య!

**చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం,సొసైటీ చైర్మెన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్‌లి**

**అనంతరం భారీ వర్షాల వల్ల కొట్టుకుపోయిన పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే**

**నష్ట పోయిన ప్రతి రైతుకి ప్రభుత్వం అండగా ఉంటుంది.నష్టపరిహారం వచ్చేలాగా చర్యలు తీసుకుంటాను అని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**విస్తృతం గా పర్యటిస్తూ పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే**



గార్ల,సెప్టెంబర్ 06(ప్రజా జ్యోతి): గార్ల మండలం కేంద్రం లో సొసైటీ కార్యాలయం లో మండల డిప్యూటీ ఎమ్మార్వో మరియు ఎంపిడిఓ అధ్యక్షతన జరిగిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,సొసైటీ ఛైర్మెన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ పాల్గొని చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కోరం కనకయ్య మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో ప్రకారం ఆరు గ్యారంటీ పథకాలతో సహా రాష్ట్ర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, దీనిలో భాగంగా ఈరోజు 62 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని, ఇంకా కొద్ది రోజులలో కొత్త రేషన్ కార్డులు, నూతన ఉద్యోగ నియామకాలు, ఇండ్లు లేని పేదలకు గృహ నిర్మాణాలను లాంటివి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితమైందని, రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలి అవినీతిమయం చేశారని, రాష్ట్ర ఖజానా ఖాళీ చేసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను సమర్ధంగా అమలు చేస్తోందని, రైతు రుణమాఫీ, స్త్రీలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్లు లోపు ఉచిత కరెంటు ఇంకా ఎన్నో భవిష్యత్తులో పథకాలు అమలు చేస్తుందని, తెలంగాణ రాష్ట్ర ప్రజల నిజమైన బంగారు తెలంగాణ కల సాధ్యమవుతుందని ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో ధనియాకుల రామారావు, భూక్య నాగేశ్వరరావు శీలంశెట్టి ప్రవీణ్, కత్తుల ప్రశాంత్, గులగట్టు లెలిన్ గంధసిరి వీరన్న, ఏసుమల్ల రాజశేఖర్ మరియు పార్టీ కార్యకర్తలు,పార్టీఅభిమానులు పాల్గొన్నారు. వరదకు కొట్టుకుపోయిన పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య గార్ల మండలం పరిధిలోని గార్ల,దుబ్బగూడెం, ముల్కనూర్ ,మద్దివంచ పలు గ్రామాలల్లో వరద దాటికి కొట్టుకుపోయిన పత్తి, మిర్చి వరి ధాన్యం పంటలను పరిశీలించారు. ఆ గ్రామంలో నష్టపోయిన రైతులు కూడా వాళ్లకు జరిగిన నష్టం గురించి ఆయనకు వివరించారు. అది విన్న తర్వాత ఆయన మాట్లాడుతూ రైతులందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని నష్టపోయిన ప్రతి రైతుకి నష్టపరిహారం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని రైతులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గార్ల పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ గార్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ అవినీతి ఆరోపణలపై దర్యాప్తు చేయాలి

**పట్టణ సమగ్రాభివృద్ధి ప్రణాళిక రూపొందించాలి**

**పేదల నివాసాలకు ఇంటి నెంబర్లు, మంచినీటి నల్లాలు, డ్రైనేజీ కాల్వలు ఏర్పాటు చేయకపోవడం అన్యాయం**

**పేదల కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలి**

**మున్సిపల్ ఆఫీస్ వద్ద ధర్నాలో ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**



నర్సంపేట/ప్రజాజ్యోతి: నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలని ముంపుకు గురైతున్న కాలనీలను పేదల నివాసం ఉంటున్న ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి మౌలిక సదుపాయాలు కల్పించాలని మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టి నిగ్గు తేల్చాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఈరోజు ఎంసీపీఐ(యు) ఆధ్వర్యంలో వందలాది మంది పేదలు తమ కాలనీల సమస్యలు పరిష్కరించాలని ప్రదర్శనగా నర్సంపేట మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకొని నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ జనాభా పరంగా పెరుగుతున్న నర్సంపేట పట్టణం అభివృద్ధి పరంగా చాలా వెనుకబడిందని కోట్లాది రూపాయల పన్నులు ప్రభుత్వ బడ్జెట్ వస్తున్న ఆచరణలో పట్టణ ప్రజలకు సరైన మౌలిక సదుపాయాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పాలకవర్గంలోని కౌన్సిలర్లే అవినీతి జరుగుతున్నదని మీడియాలో పేర్కొనడం ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నాయి అనడానికి నిదర్శనం అన్నారు. పాలకవర్గాలు మారుతున్న ప్రజా సమస్యలు పేదల బ్రతుకులు కాలనీల రూపురేఖలు మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొద్ది వర్షం పడితే చాలు అనేక కాలనీలు జలమయంగా మారుతున్నాయని అనేక చోట్ల సరైన మురికి కాలువలు లేక నీరు నిలిచి దుర్గంధం గా మారిపోతున్నాయని దాంతో దోమలు ఈగలు క్రిమి కీటకాలు పెరిగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. దశాబ్దాలుగా పట్టణంలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న ఇంటి నెంబర్లు మంచినీటి నల్లాలు అంతర్గత రోడ్లు మురికి కాలువలు నిర్మించకపోవడంఅన్యాయమన్నారు. పట్టణ ప్రజల అవసరాల కోసమని కేటాయించబడ్డ గ్రీన్ ల్యాండ్స్ సైతం ఎక్కడికక్కడ ఆక్రమణ గురైన పట్టించుకునే పరిస్థితి లేదని ఇప్పటికైనా తక్షణమే గ్రీన్ ల్యాండ్స్ రక్షణకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి అట్టి స్థలాల్లో పార్కులుగా ఆట స్థలాలుగా తీర్చిదిద్దాలన్నారు. పట్టణ పేదల కాలనీలను ముంపుకు గురయ్యే ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదే సందర్భంలో పట్టణ అభివృద్ధికి సమగ్రమైన ప్రణాళిక రూపొందించి ఆచరణలో పెట్టాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన మెమొరాండాన్ని మునిసిపల్ అధికారి నాగరాజు అందించారు. ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ జిల్లా కమిటీ సభ్యులు జన్ను రమేష్ పట్టణ నాయకులు గజవెల్లి జగపతి గుజ్జుల శివ గనిపాక బాబు గడ్డం స్వరూప కసుబాల సతీష్ బెజ్జంకి అచల బండారి లావణ్య నర్సయ్య రాజు పాషా ఖాజా దేవమ్మ ప్రమీల తదితరులతో పాటు పేదలు పాల్గొన్నారు.

# రంగశాయిపేటలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ



వరంగల్ సిటీ, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి): రాష్ట్ర అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు ల సహకారంతో అందిస్తున్న మట్టి గణపతి విగ్రహాలను శుక్రవారం నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేట పంపిణీ చేశారు. స్థానిక మహిళా స్వశక్తి భవన్లో జిల్లా కాంగ్రెస్ నాయకుడు గోపాల నవీన్ రాజ్ స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, డివిజన్ అధ్యక్షులు ఏలుగు సాంబేశం, మరియు నాయకులు, కార్యకర్తలతో కలిసి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపాల నవీన్ రాజ్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలన్న ఉద్దేశంతో మంత్రివర్యులు మట్టి గణపతి విగ్రహాలను అందిస్తున్నారని అన్నారు. డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు దంపతులు మన డివిజన్ కు 1500 మట్టి గణపతి విగ్రహాలను పంపించారని తెలిపారు. మన డివిజన్లోని ప్రజలందరూ ఈ మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పొందాలని కోరారు. మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని పరిరక్షించడంలో మన డివిజన్ ప్రజలందరూ కూడా భాగస్వామ్యం కావాలని అన్నారు. మాజీ కార్పొరేటర్ కేడల పద్మ మాట్లాడుతూ మంత్రివర్యులు పంపించిన మట్టి గణపతులను మన డివిజన్ లోని ప్రజలందరూ ఏర్పాటు చేసుకుని పూజించాలని, పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కెడల జనార్ధన్, డివిజన్ అధ్యక్షులు ఏలుగు సాంబేశం, మెప్మా సీ.వో ప్రవీణ్, అర్బన్ నాయకులు తోట హరీష్, వేణుగోపాల్, నాయకులు ముత్తినేని రామమూర్తి, దామెరకొండ కరుణాకర్, పోశాల మల్లికార్జున్, కక్ర కుమార్, బోలుగొడ్డు అనిల్, పూసల కిరణ్, ఆవునూరి కుమారస్వామి, పాలకుర్తి సుమన్ గౌడ్, బండ్ల ప్రవీణ్, మజ్జిగ తిరుమల్, శంకేసి అనిల్, మునుకుంట్ల చంద్రమౌళి, జినుక రమేష్, పోశాల మల్లికార్జున్, బైరి రామేశ్వర్, అనుమాండ్ల రమేష్, ఎండి బషీర్, రోడ్డ రంజిత్, ఆవునురి రవి, గౌడ సాంబయ్య, కంచ మల్లయ్య, వలుపదాసు కృష్ణ, వనం వేణు, ఆడెపు రఘు, కత్తెరపల్లి వేణు, సోమలక్ష్మి, మునుకుంట్ల విజయ, విలాసాగరం సంధ్య, బోల్లికొండ విజయలక్ష్మి, కానుగంటి పద్మ, వనం లావణ్య, హేమలత, బజ్జూరి రేణుక, మెప్మా కు చెందిన ఆర్పిలు బక్కి రమాదేవి, ఏలుగు రమ, చిమ్మని భార్గవి, బండారి శ్రీకళ, మహేశ్వరి, అనిత తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో భోజనంతో పోషకాహారం అందుతుంది



**-సీడీపీఓ రమాదేవి**

బచ్చన్నపేట సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి) : అంగన్వాడీ కేంద్రాలలో భోజనం చేయడం ద్వారా గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం అదనంగా అందుతుందని సీడీపీఓ రమాదేవి అన్నారు. మం డల కేంద్రంలోని అంజయ్యనగర్లోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణా మాసం నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఆకుకూరలు అన్నంతో సమానంగా తినాలని, ఉదయం పూట వేడి నీరు త్రాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు జైపాల్రెడ్డి అంగన్వాడీ టీచర్లు వనజ, జ్యోతి, కవిత పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి.





## సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల హాస్టల్ లో ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆకస్మిక తనిఖీ.

రాయపర్తి మండలం సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి.:గురుకుల హాస్టల్లో ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారుల తనిఖీ.మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో శుక్రవారం గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ చేపూరి కృష్ణమూర్తి తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా కిచెన్ లో ఉడకబెట్టిన కోడి గుడ్లు,బోజన నాణ్యతను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు.అనంతరం కందిప ప్పు, మినపగుండ్లు,పల్లి పట్టి శాంపిలను తీసుకెళ్లడం జరిగిందని తెలి పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సరిత,కలమ్మ, ఉపా ధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపుప్రాంత ప్రజలకు తక్షణ ఆర్థిక సహాయం అందించాలి



**- నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి**

మరిపెడ సెప్టెంబర్06 (ప్రజా జ్యోతి):భారీ వర్షాల వలన వరద ముంపుకు గురై తీవ్ర నష్టం తో ఇబ్బందులకు గురవతున్న ప్రజలకు ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి కోరారు.మరిపెడ మండలం సీతారాం తండా, ఉల్లేపల్లి గ్రామాలను సిపిఐ బృందం సందర్శించి బాధితులను పరామర్శించి ఈ సందర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సీతారాం తండా, ఉల్లేపల్లి గ్రామ ప్రజలు వరదనీటి వలన, నిత్యవసర వస్తువులతో పాటు మేకలు గొర్రెలు పశువులు కొట్టుకపోవడం తో సర్వం కోల్పోయారని, పంటలు ముంపుకు గురి కావడం, ఇసుక మేటలతో నిండిపోవడంతో ఆర్థికంగా తీవ్ర నష్టానికి గురై, దిక్కు తోచని స్థితిలో ఉన్నారని, వెంటనే అధికారులు సమగ్రంగా సర్వే నిర్వహించి వారిని ఆర్థికంగా ప్రభుత్వం ఆదు కోవాలని కోరారు. పొలాలలో నిండిన మట్టిని,ఇసుకను ప్రభు త్వమే యంత్రాల సహాయంతో తొలగించాలని కోరారు. ప్రజలు మనో ధైర్యాన్ని కోల్పోకుండా ఉండాలని మీకు ప్రభుత్వం,దాతలు అండగా ఉంటారని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్,బుర్ర సమ్మయ్య, పోలేపాక వెంకన్న రియాజ్ లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు షూ ల బహుకరణ,




శాయంపేట సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి : మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ బాలుర పాఠశాలలో విద్యార్థులందరికీ శుక్రవారం బాసని సుదర్శనం జ్ఞాపకార్థం వారి భార్యా పిల్లలు భాషని అరుణ సృజన చైతన్య, సుబ్రహ్మణ్యం వారి చేతుల మీదుగా విద్యార్థుల ందరికీ షూ లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ విద్యార్థులందరూ కష్టపడి బాగా చదువుకొని ఉన్నత శిఖరా లను అధిరోహించాలని పాఠశాలకు ఉపాధ్యాయులకు పేరు తీసుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ మత్స్యగిరి స్వామి దేవాల య ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సామల బిక్షపతి, ప్రధానోపాధ్యాయులు శ్రీని వాస్ పద్మ సదానందం హాజీముద్దీన్ ఉదయ్ శ్రీ సత్యప్రసాద్ రాజేష్ శర్మ విద్యార్థులు పాల్గొన్నారు.

# గోపాలపురం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ గా చింతల కోటేశ్వరరావు నియామకం

గార్ల, సెప్టెంబరు 06(ప్రజా జ్యోతి) : గార్ల మండలంలో గోపాలపురంలో ఉన్నటువంటి చింతల కోటేశ్వరరావు ఈరోజు గోపాలపురం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి నియమించడం జరిగింది. ఈ యొక్క నియామకం పట్ల చింతల కోటేశ్వరరావు మాట్లాడుతూ కొన్ని అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికల లో చురుకు గా గత కొన్ని సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ ఎన్ఎస్ యు ఐ లో కూడా పనిచేస్తూ అంచలంచెలుగా ఎదుగుతున్న నా మీద నమ్మకం తో స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గోపాలపురం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గా నియమించినటువంటి ఎంపీ బలరాం నాయక్, జిల్లా అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి మరియు ఎమ్మెల్యే కోరం, పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావుకు ధన్యవాదాలు తెలిపారు.



# ప్రశాంతంగా నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి సిఐ



టేకుమట్లసెప్టెంబర్ 6 ప్రజాజ్యోతిన్యూస్ :వినాయకుడినవరాత్రి ఉత్సవాలఉద్దేశించిమండలంలోనిఅన్ని గ్రామాలగణేష్ నవరాత్రిఉత్సవకమిటీ సభ్యులందరితో మరియు గ్రామ ప్రజలతోటేకుమట్ల పోలీస్ స్టేషన్ యందు చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.మల్లేష్ యాదవ్ఆధ్వర్యంలోఎస్ఐ గోగికారిప్రసాద్ సమావేశంఏర్పాటు చేశారు. ఈ సమావేశంలోవారికి జరగబోయేనవరాత్రి ఉత్సవాలలోఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలుజరగకుండా, మతసామరస్యంగా, డీజేశబ్దాలులేకుండా ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకొనుటకుతగిన సూచనలు చేశారు.

# ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేత!



గార్ల, సెప్టెంబరు 06(ప్రజా జ్యోతి) : గార్ల మండలం అంజినాపురం మరియు పెద్ద కిష్టాపురం గ్రామాల్లో సరైన రోడ్డు లేక సైడ్ కాలువ లేక గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయంపై ఇల్లందు ఎమ్మెల్యేను కలిసి సేవాలాల్ సేన మండల అధ్యక్షులు గుగులోత్ సాయికుమార్ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అలాగే గ్రామంలో తాగు నీటికి ఇబ్బంది ఉండటం వల్ల 40000 వేల లీటర్ల మిషన్ భగీరథ ట్యాంక్ నిర్మించగలరని ఆవేదనను వ్యక్తం చేశారు. ఇటీవల భారీ వర్షాలతో పంట కొట్టుకుపోయిన రైతులకు ఎకరానికి కనీసం 30 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయాలని ఆరుకాలం పంట పండించిన రైతు కంటతడి పెట్టకుండా ఆదుకోవాలని నష్టపోయిన వారికి రైతుకి ఆదుకోవాలని ఎమ్మెల్యే ను కలిసి వినతి పత్రం అందించడం జరిగింది.

# పోలీస్ పోర్టల్ లో నమోదు తప్పనిసరి



చిట్యాల( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్ 6,: గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మండ పా లను నిర్వహించే నిర్వా హకులు పోలీస్ పోర్టల్ నందు ప్రత్యేక వెబ్సైట్లో నమోదు చేసుకొని నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకోవాలని సీఐ వేణు చందర్ అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు నెలలోని అ న్ని గ్రామాల గణపతి నవరాత్రుల మండపాల వద్ద తీసుకోవాల్సిన జాగ్ర త్తలను ఎస్సై జి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో వివరించారు. మండ పానికి ఉపయోగించే విద్యుత్ను అధికారికంగా వినియోగిం చాల న్నారు.పరిమితమైన సౌండ్స్ స్పీకర్లు వాడాలన్నారు. అగ్ని ప్రమాదం సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జరుపు కోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో పోలీసు సిబ్బం ది మండలంలోని అన్ని గ్రామాల మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు

# వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ



టేకుమట్లసెప్టెంబర్ 06 ప్రజాజ్యోతిన్యూస్ : భద్రాద్రి,కొత్తగూడెం జిల్లా కర్కగూడెం మండలంలోని రఘునాథపాలెంవద్ద జరిగినఎన్కౌంటర్ కు నిరసనగా మావోయిస్టులు సెప్టెంబర్ 9 రోజున బంధు పిలుపునిచ్చారు. మండలంలోఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాటేకుమట్ల ఎస్సై గోగికారిప్రసాద్ తమసిబ్బందితో గర్మిళ్లపెల్లిలో వాహనాలుతనిఖీ నిర్వహించారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసరాల పంపిణి





**- విపత్తు సమయాల్లో యువత ముందుకు రావాలి**

**- ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్**

కేసముద్రం, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి ):ఇటీవల ముంచెత్తిన వరదలలో ముంపుకు గురై దీన స్థితిలో ఉన్న కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో 100 కుటుంబాలకు నిత్యవసర వస్తువులను అందించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ కేసముద్రం ఇంటికన్నే మధ్య రైల్వే ట్రాక్ వరదలతో కొట్టుకొని పోయి రైలు స్టేషన్ లొ నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న సమయంలో రూరల్ సీఐ సరవయ్య, ఎస్.ఐ మురళీధర్ రాజ్ మరియు కేసముద్రం పోలీస్ స్టేషన్ సిబ్బంది బాధితులకు అండగా ఉండి ధైర్యసహసలతో ముంపుకు గురైన ప్రజలను కాపాడినందుకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ శాలువతో సత్కరించారు.అంతే కాకుండా బాధితులను వరదల సమయంలో కాపాడటానికి పోలీస్ వారికి సహాయంగా ముందుకు వచ్చిన యువత మరియు ప్రయివేట్ డ్రైవర్స్ ను పిలిచి ఎస్పీ మెచ్చుకొని సన్మానించడంజరిగింది.ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు, సీఐ సరవయ్య, కురవిఎస్.ఐ సతీష్, కేసముద్రం ఎస్.ఐ మురళీధర్ రాజ్,రూరల్ ఎస్.ఐ దీపిక, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇండక్షన్ అండ్ ఓరియంటేషన్ కార్యక్రమంలో అద్భుత ప్రసంగం చేసిన ప్రభుత్వ విప్ డా రామచంద్రనాయక్






మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి): శుక్రవారం రోజు మహబూబాబాద్ జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ బలరాం నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఓరియంటేషన్ అండ్ ఇండక్షన్ ప్రోగ్రామింగ్ 2024 సదస్సులో భాగంగా ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మంచిగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని అందుకు ఎంతగానో క్షమించాలని శ్రమతో పాటు పట్టుదల అంకితభావం ఉండాలని దానికోసం నిరంతరం కష్టపడాలని విద్యార్థులకు తెలియజేశారు విద్యార్థులు ఇప్పుడు కష్టపడితేనే తర్వాత మంచి ఫలితాలు ఉంటాయని మూడు పదుల వయసులో ఎవరైతే కష్టపడతారో తరువాత వారు జీవితం సాఫీగా ఉంటుందని లేకపోతే జీవితమంతా కష్టపడాల్సి వస్తుందని అందుకు కొన్ని ఉదాహరణలు చెప్పడం జరిగింది ఆడపిల్లల్ని ఉద్దేశించి తల్లిదండ్రులు ఎంతో ఆశతో మగ పిల్లలకు సమానంగా తమల్ని ఉన్నత చదువులు చదివిస్తున్నందున వారిని దృష్టిలో ఉంచుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సమాజంలో జరుగుతున్న చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మీపై తల్లిదండ్రులు ఎంతో ఆశతో వారి జీవితాన్ని ఫణంగా పెట్టి మిమ్మల్ని ప్రయోజకులను చేయడానికి ఎంతగానో కష్టపడుతున్నారని వారి కష్టానికి మీరు సాధించే లక్ష్యమే ఫలితం అని హిత బోధ చేశారు. ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతున్నంత సేపు విద్యార్థులు ఎంతో ఆసక్తితో ఆయన చెప్పిన మాటలు విన్నారు. ఆ రోజుల్లో చదువుకోడానికి తాము ఎంత కష్టపడాల్సి వచ్చేదో చెప్తూనే ఇప్పుడు ఇన్ని సౌకర్యాలు సమకూరిన మీకు చదువుకోవడానికి పెద్దగా ఇబ్బందులు ఉండవని అన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై సునంద, కురవి ఎస్సై గండ్రతి సతీష్ జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్, సిబ్బంది విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు

# యువకులకు సన్మానం..



కేసముద్రం ,సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి): కేసముద్రం పట్టణంలో ఇటీవల కురిసిన భారీ వర్షంతో ఇళ్ళలోకి వర్షపు నీరు చేరడంతో తక్షణమే యువకులు వరద బాధితులను సురక్షితమైన ప్రాంతాలకు చేర్చి సహాయ సహకారాలు అందించగా యువకులు అల్లం గణేష్, యశ్వంత్, సమీర్, అభిషేక్, వంశీకృష్ణ లను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ కేసముద్రం పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఘనంగా శాలువాలతో సత్కరించి అభినందించారు.

# పోలీస్ పోర్టల్ లో నమోదు తప్పనిసరి



చిట్యాల( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్ 6,: గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మండపాలను నిర్వహించే నిర్వాహకులు పోలీస్ పోర్టల్ నందు ప్రత్యేక వెబ్సైట్లో నమోదు చేసుకొని నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకోవాలని సీఐ వేణు చందర్ అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు మండలంలోని అన్ని గ్రామాల గణపతి నవరాత్రుల మండపాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలను సిఐ వేణు చందర్, ఎస్సై జి శ్రావణ్ కుమార్ లు వివరించారు. మండపానికి ఉపయోగించే విద్యుత్ను అధికారికంగా వినియోగించాల న్నారు. పరిమితమైన సౌండ్స్ స్పీకర్లు వాడాలన్నారు. అగ్ని ప్రమాదం సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్ర శాంతమైన వాతావరణంలో నవరాత్రుల ఉత్సవాలను జరుపుకో వాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బ ంది మండలంలోని అన్ని గ్రామాల మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు

# ఫోర్జరీ సర్టిఫికేట్ల కేసులో వ్యక్తి అరెస్ట్



వరంగల్ సిటీ, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి) :ఫోర్జరీ సంతకాలు, నకిలీ ధ్రువ పత్రాలతో మనీ లేండింగ్ లైసెన్స్ సర్టిఫికెట్ కొరకు నగరంలోని ఏనుమాముల ప్రాంతానికి చెందిన పస్తం సతీష్ వరంగల్ తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాడు. పత్రాలను పరిశీలించిన తాహసిల్దార్ అవి నకిలీవని తేల్చి నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మట్టేవాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు జరిపి ఈ కేసుతో సంబంధం ఉన్న 8 మంది నిందితులను బుధవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. మరో నిందితుడైన మాన్యం సిద్దయ్య (64) ను శుక్రవారం అరెస్టు చేసినట్లు మట్టేవాడ ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు. కాశిబుగ్గ శివాలయం ప్రాంతానికి చెందిన మాన్యం సిద్దయ్య, దేశాయిపేటకు చెందిన జూలూరి చక్రపాణి ఇద్దరు కలిసి నకిలీ పత్రాలను సృష్టించేవారు. కొత్తవాడ మార్కండేయ కాలనీకి చెందిన గోవింద సతీష్ కుమార్ తో పత్రాలపై ఫోర్జరీ సంతకాలు చేయించేవారు. ఈ విధంగా పలువురికి నకిలీ సర్టిఫికెట్లు తయారుచేసి ఎక్కువ డబ్బులకు విక్రయించారు. ఈ కేసుతో ప్రమేయం ఉన్న మొత్తం 9మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. మట్టెవాడ ఎస్ ఐ సాంబయ్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# టి ఏం యస్ ఏం కే వరంగల్ జిల్లా ఇంచార్జ్ గా ఎన్నికైన సూరారపు నిరంజన్..




## జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన మంకాల శ్రీనివాస్

వర్ధన్నపేట సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి): వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామానికి చెందిన సూరారపు నిరంజన్ ని తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి వరంగల్ ఇంచార్జ్ గా, జిల్లా అధ్యక్షునిగా మంకాల శ్రీనివాస్ ను నియమించినట్లు తెలిపిన రాష్ట్ర చైర్మన్ పోకల కిరణ్ నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోకల కిరణ్ మాట్లాడుతూ... ఈ నియామకం నేటితో తక్షణమే అమలోకి వస్తుందని తెలియపరిచారు. తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమిని పల్లె పల్లెల్లో పటిష్టపరిచి మాదిగల ఆత్మగౌరవమే పునాదిగా రాజ్యాధికారం మా జన్మ హక్కు అంటూ నినదిస్తూ మాదిగల రాజ్యాధికారం లక్ష్యంగా మానసికంగా త్యాగాలకు సిద్ధపడి ప్రతి గ్రామంలో పట్టణంలో తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి వివిధ విభాగాల కమిటీలను నిర్మాణం చేయాలని తెలిపారు. ఎన్నికైన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి ఖమ్మం జిల్లా ఇన్చార్జి ఆర్ పి ఐ రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరేకంటి సంజీవరావు మాదిగను సన్మానించారు...

# పాలకుర్తిలో ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



పాలకుర్తి సెప్టెంబర్ 06( ప్రజా జ్యోతి ): డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ జన్మదినం, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మం డల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో శుక్రవారం మండల నోడల్ అధికారి పోతుగంటి నరసయ్య అధ్యక్షతన మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 18 మంది ఉపాధ్యాయులకు ఘనంగా పూలమాలు,శాలువాలతో సన్మానించి మెమొంటో అందించి సత్క రించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో రాములు పాల్గొని మాట్లాడుతూ భావితరాలకు ఉత్తమ వ్యక్తులను శాస్త్రవేత్తలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యా యులని తెలిపారు. నేను ఉపాధ్యాయ వృత్తి నుండే వచ్చానని అ న్నారు. ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులు గా సన్మానం పొం దడం తో ఉపాధ్యాయుల బాధ్యత పెరిగిందని విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ బాధ్యులు బైకానీ వెంకటయ్య, చిదురాల శ్రీనివా స్ ,వీరమల్ల బాబయ్య, ఇమ్మడి అశోక్, తండ మల్లయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శోభారాణి,రమేష్ ,శైలజ సంధ్యారాణి, షరీఫ్ ,మనోహర్, శేషగిరిరావు, శ్రీనివాస్, రమేష్, వెంకట నరసయ్య, మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది రమేష్ ,సరేష్,విజ యేం దర్, కిషన్, సునీత ,అరుణ ,మల్లేష్, వీరస్వామి , సాంబయ్య ఎం.ఎ ఈవో సిబ్బంది యాదగిరి ,యాకయ్య, ప్రధానోపాధ్యాయులు ఉపా ధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న చిన్ననాటి స్నేహితులు

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న పూర్వ స్నేహితులు

గార్ల,సెప్టెంబర్ 6(ప్రజా జ్యోతి ): చిన్న తనం నుంచి తమతో కలిసి చదువుకుని ఆటలాడిన ఓ మిత్రుడి కుటుంభం వరదల తాకిడికి అతలాకుతలం అయిందని తెలుసుకుని పూర్వ మిత్రులందరు కలిసి ఆర్థిక సహాయం చేసి అండగా ఉంటామని భరోసానిచ్చి ధైర్యాన్ని ఇచ్చారు. గార్ల ఉన్నత పాఠశాలలో 1987-88 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు తమతో చదువుకున్న ఓ సహచరుడి బాధను కష్టాన్ని పంచుకుని ఆకుటుంబానికి ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. గార్ల పట్టణానికి చెందిన గడ్డం నరసింహరావు జీవనోపాధి కొరకు ఖమ్మం రాజీవ్ స్వగృహ వద్ద నివాసముంటున్నాడు.ఈ మధ్య వచ్చిన వరదలలో సర్వం కోల్పోయిన కష్టాలలో ఉన్నాడని తెలుసుకున్న పూర్వ పూర్వ మిత్రులంతా కలిసి తలా కొంత పోగు చేసి వారింటికి వెళ్లి ఓదార్పునివ్వడమే కాకుండా 13 వేల రూపాల విలువ చేసే నిత్యవసర సరుకులు,10వేల రూపాల ఆర్థిక



సహాయాన్ని అందిచి అండగా ఉంటామని భరోసా ఇచ్చి వారికి ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రియదర్శిని యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొహిబిషన్ హెడ్ కానిస్టేబుల్ వడ్లమూడి నాగేశ్వర రావు మరియు కొంత మంది స్నేహితులు కలిసి తమ యొక్క సహాయాన్ని మిత్రుడి కుటుంబానికి అందించారు.

# మావో వర్ధంతిని ఘనంగా జరపండి

తొర్రూరు, సెప్టెంబర్ 6 ( ప్రజా జ్యోతి ):మార్క్ స్ట్ మహాపాధ్యాయుడు , జనచైన మహానేత మావోసెటూంగ్ 48వ వర్ధంతిని సెప్టెంబర్ 9న ప్రభుత్వాల హామీల అమలుకై పోరాడు దినంగా ఘనంగా జరపాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్( ప్రజాపంథ) మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. శుక్రవారం తొర్రూర్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీడిత ప్రజలపై సాగుతున్న దోపిడీ అణిచివేతలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆ ఆచరించిన మావో అత్యధిక జనాభా కలిగిన చైనా దేశాన్ని విముక్తి చేశాడని అన్నారు. భారతదేశంలో కొట్లాదిమంది కార్మిక వర్గం,వ్యవసాయ కూలీలు,చిన్న రైతులు ఇతర పేదలందరిపై రకరకాల రూపాలలో సాగుతున్న దోపిడీని గుర్తించి దానిపై పోరాడే శక్తి కమ్యూనిస్టు సిద్ధాంతానికే ఉన్నదని రవి అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను అమలు చేస్తూ దేశంలోని 45 కోట్ల మంది కార్మికుల హక్కులను భారత పార్లమెంట్ సాక్షిగా కాలరచారని విమర్శించారు. కార్పొరేట్ వ్యవసాయం పేరుతో భారత రైతు లను మోసం చేస్తున్నారని అన్నారు.దేశ అపార సహజ,ఖనిజసంపదలు కార్పొరేట్ కంపెనీలైన అంబానీ,అదాని లాంటి ఎందరికో మేలు చేయటం కోసం నూతన చట్టాలు తెచ్చారని అన్నారు.దేశ శ్రామిక వర్గాన్ని వారికి హక్కులను కల్పించే రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ మూడవ దశ పరిపాలనను మోడీ ప్రభుత్వం సాగిస్తుందని విమర్శించారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల మూలంగా పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులు, వలసలు పెద్ద ఎత్తున ఒకవైపు పెరుగుతుంటే మరోవైపు ప్రపంచ కుబేరులంతా భారతదేశం నుండే ఎదుగుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలు అటుకెక్కి%శ%చారని,



మాయమాటలతో కాలయాపన చేస్తూ పరిపాలన సాగిస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో ఉన్న మెజారిటీ ప్రజానీకానికి అవసరమగు 6 గారంటీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి కరువైందని అన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంత ఆలోచనలో నేటి యువత చైతన్యవంతమై వర్గ పోరాటాలను తీవ్రతరం చేయాలని మెజారిటీ ప్రజానీకం పై సాగుతున్న శ్రమ దోపిడీ హింస వివక్షతలకు వ్యతిరేకంగా పోరాటాలలో ముందుకు రావాలని అన్నారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ మావో పీడిత ప్రజల గొంతుక అని మార్క్సిజాన్ని లేని నిజాన్ని అభివృద్ధి చేస్తూ నూతన ఆలోచనలతో ప్రపంచ పీడిత ప్రజలకు పోరాట మార్గదర్శిగా మారారని అన్నారు. ఆయన 48వ వర్ధంతి గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ డివిజన్ నాయకులు జక్కుల యాకయ్య , శ్రీరాం పుల్లయ్య ,ఎస్ వెంకన్న ,సోమ నరసయ్య తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ భూపతి తిరుపతిని పరామర్శించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

కొత్తగూడ సెప్టెంబర్ 7(ప్రజాజ్యోతి ): ములుగు అసెంబ్లీ మహబూబాద్ జిల్లా కొత్తగూడ మండలం కు చెందిన మాజీ సర్పంచ్ భూపతి తిరుపతి వారి మాతృమూర్తి భూపతి సమ్మక్క ప్రమాదవశత్తు స్వర్గస్తులైనారు నేడు కొత్తగూడ వారి స్వగృహంలో భూపతి తిరుపతి ని వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, కందిమల్ల మసూదన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి, సుంకరమైన మొగిలి కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు, బానోత్ రూప్ సింగ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, గుమ్మడి సమ్మయ్య, నోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, కొత్తగూడ టౌన్ అధ్యక్షులు ,హలవత్ సాలుకీ సురేష్ ఎక్స్ ఎంపిటిసి కొత్తగూడ, బోడ ఈరియా



నాయక్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు, వెలుదండి వేణు కొత్తగూడ టౌన్ ఉపాధ్యక్షులు, ఎండి సయ్యద్ మండల కో ఆప్షన్ ,బానోత్ రవీందర్, సోలం వెంకన్న,బిట్ల రామచందర్, కల్తీ ఎల్లయ్య, కల్తీ కోమక్క, కోబాల్ నాయక్ సీనియర్ నాయకులు, కంగాల వెంకన్న, గుగులోతు బీమా, తదితరులు సానుభూతి వ్యక్తం చేశారు

# కూలిపోయిన కల్వర్టును వెంటనే పునర్నిర్మించాలి.

తొర్రూరు, సెప్టెంబర్ 6 ( ప్రజా జ్యోతి ) :తొర్రూర్ మున్సిపాలిటీ నాలుగో వార్డులో కూలిన కల్వర్టును వెంటనే పునర్నిర్మించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం తొర్రూర్ పట్టణ కేంద్రంలో నాలుగో వార్డు లో సైడ్ డ్రైనేజీ పై కూలిన కల్వర్టును సిపిఎం పార్టీ తోరూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. అనంతరం సిపిఎం జిల్లా నాయకులు బొల్ల%శీ% అశోక్, మండల కార్యదర్శి ఎండి యాకుబ్ లు మాట్లాడుతూ, తొర్రూరు పట్టణం మున్సిపాలిటీగా అభివృద్ధి అయినా కూడా మౌలిక వసతులు,సౌకర్యాలు మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తొర్రూర్ మెయిన్ రోడ్డు తర్వాత రద్దీగా ఉండే రోడ్డు, నిత్యం పట్టణంలో ఉన్నటువంటి స్కూల్ బస్సులు ఆటోలు, అదేవిధంగా ప్రతి మంగళవారం రోజు పశువుల సంతకు వచ్చే వెహికల్స్ నడుస్తున్నటువంటి ఈ రోడ్డును అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు అన్నారు. మున్సిపాలిటీలో అన్ని వార్డులలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, డ్రైనేజీలను బాగు చేసి వాటిపైన కల్వర్టులు నాణ్యమైనవి నిర్మించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సీసీ రోడ్ల మీద ఉన్న శ్రద్ధ పాలకవర్గానికి డ్రైనేజీ వ్యవస్థ పైన లేకపోవడం వల్లే ఈ నష్టాలు జరుగుతున్నాయని వారు అన్నారు. గత రెండు రోజులుగా స్కూల్ బస్సులు నడవకపోవడం వల్ల స్కూలుకు వెళ్లే పిల్లలు తల్లిదండ్రులు కాలినీవాసులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే స్థానిక ఎమ్మెల్యే గారు స్పందించి



కూలినటువంటి డ్రైనేజీ, కల్వర్టును పునర్నిర్మించాలని కోరారు. కల్వర్టు రంధ్రం పడి నెలలు గడుస్తున్న ఇప్పటివరకు మున్సిపాలిటీ పాలకవర్గం, అధికారులు చోద్యం చూస్తూ ఆలస్యం చేయడం వల్ల మొత్తం కల్వర్టు కూలిందని ఇప్పటికైనా అధికారులు మేలుకొని మున్సిపాలిటీలో ఉన్నటువంటి అన్ని డ్రైనేజీలను వెంటనే పునరుద్ధరించాలని లేనియెడల పట్టణంలో ఉన్నటువంటి ప్రజలందరినీ కలుపుకొని సిపిఎం పార్టీ తోరూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం టౌన్ కార్యదర్శి జమ్ముల శ్రీను, బొల్లం మమత, పస్తం భాస్కర్, శ్రీను, వెంకన్న, లింగయ్య, యాదగిరి, రామ ఊర్మిళ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## మట్టి, ఆకులతో వినాయక విగ్రహాల తయారీ



### పిల్లల్లో అవగాహనకై ఉపాధ్యాయురాలి వినూత్న ప్రయోగం

తొర్రూరు, సెప్టెంబర్ 6 (ప్రజాజ్యోతి) : తొర్రూరు మండలం పోలేపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న తిరునగరి స్వాతి వినాయక చవితి పురస్కరించుకొని విద్యార్థుల్లో పర్యావరణం పట్ల అవగాహన కల్పించే దిశగా శుక్రవారం పాఠశాలలో గణేశుని విగ్రహాలను మట్టితో, ఆకులతో ఎలా తయారు చేయాలో స్వయంగా తయారు చేసి వారికి చూపించటంతో పాటు గా, ఆ వినాయకుని నిమజ్జనం చేస్తే కలిగే నష్టాలను వివరించే ప్రయత్నం చేశారు.మట్టి వినాయకులు నీటిలో పూర్తిగా కరిగిపోవడం వల్ల పర్యావరణం కలుషితం కాకుండా ఉంటుందనియూ, అలాగే ప్రకృతి,జీవరాశుల పట్ల మానవ బంధం పటిష్ఠ మవుతుందని ఓ వినూత్న ప్రయోగం చేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో వినాయక విగ్రహాలను తయారుచేసి చెరువులో నిమజ్జనం చేయడం ద్వారా నీరు కలుషితమవడమే కాకుండా ఆ రసాయనాలతో చెరువులోని చేపలు, ఇతర జలచరాలు,నీటిమొక్కలు చనిపోయే ప్రమాద ముందన్నారు. అలాగే వినాయకునికి వేసే రంగుల్లో సల్ఫర్, సీసం,కాడ్మియం, ఆర్సెనిక్, మెగ్నీషియం లాంటి భార లోహాలు ఉండటం ద్వారా వీటి ద్వారా మనుషులకు నాడీ సంబంధ వ్యాధులతో పాటు పలు రకాల క్యాన్సర్లకు కారణమవుతాయని అవగాహన కల్పించారు.

### ముదిరాజులు చైతన్యవంతం కావాలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.రావుల జగదీశ్వర్ ప్రసాద్.



హనుమకొండ,కమలాపూర్ సెప్టెంబర్ 06( ప్రజాజ్యోతి): ఈ కార్యక్రమం లోకమలాపూర్ మండల కేంద్రం లోని స్థానిక ముదిరాజ్ సంఘం భవనం లో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహా సభ హన్మకొండ జిల్లా అధ్యక్షులు డా,, మౌటం కుమారస్వామీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా,, రావుల జగదీశ్వర్ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఈనెల హనుమకొండలో జరిగే తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. అట్టడుగు స్థాయి నుండి ముదిరాజులు చైతన్యవంతం కావాలని పరిపాలించబడే వారు కాకుండా పాలించే స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజులని బీసీ డీ నుండి బీసీఏలోకి మార్చాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో తమ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా స్వయంగా సోనియా గాంధీ చెప్పినట్టుగా ముదిరాజులని బీసీడీ నుండి బీసీ ఏలోకి మార్చాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ముదిరాజులని ఓట్లు వేసేవారిగానే చూస్తున్నారు తప్ప అవకాశాలు కల్పించడం లేదని ఆయన అన్నారు. కావున తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ముదిరాజులు, యువకులు చైతన్యవంతులై పోరాడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో వరంగల్ ముదిరాజ్ మహా సభ అధ్యక్షులు వన్నాల కృప సాగర్ మత్స్య పారిశ్రామిక సంఘం కమలాపూర్ అధ్యక్షులు కొండ మొగిలి మాజీ ఉప సర్పంచ్ మౌటం బాబు బాలాజీ. పిట్టల రవీందర్ మౌటం జయశంకర్ గంధసిరి అనిల్ మౌటం ప్రభాకర్ బండి లక్ష్మి నారాయణ మౌటం సంపత్ జేపీసీ పిట్టల సతీష్ పిట్టల లింగమూర్తి మౌటం కేదారి మౌటం శ్రీను రాంబాబు భాస్కర్ కొత్త రవి గంధసిరి శ్రవణ్ మౌటం నంబయ్య గంధసిరి రాజేష్ మౌటం రమేష్ కొండా కుమార్ మౌటం అశోక్ గుల్ల రాజు మౌటం రాకేష్ బెల్లంపల్లి కుమారస్వామి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సంస్థ ద్వారా “వరద బాధితులకు నిత్యావసరాలు







### సీనియర్ సివిల్ జడ్జి సురేష్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 06(ప్రజాజ్యోతి) : మహబూబాబాద్ జిల్లాలో గత శని,ఆదివారాల్లో సంభవించిన వరదల్లో నష్టపోయిన బాధితులకు అందజేయుటకు జిల్లా న్యాసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో దాతలను సమీకరించడం ద్వారా నిత్యవసరాలను సేకరించి బాధితులకు పంపిణీ చేయు ఉద్దేశ్యంతో,రెడ్ క్రాస్ సంస్థ,మహబూబాబాద్ శాఖ వారిని సంప్రదించగా చైర్మన్ పురిగళ్ల వరప్రసాద్,వైస్ చైర్మన్ డా.నెహ్రూ,మెంబర్ వెంకన్న హాజరయి నిత్యావసరాలు అందజేయడం జరిగింది.ఈ నిత్యవసరాలను రెవిన్యూ అధికారుల ద్వారా బాధితులకు అందజేయనున్నట్లు జడ్జి చెప్పారు.ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జ్ తిరుపతి,కోర్ట్ పరిపాలనా అధికారి క్రాంతికుమార్ పాల్గొన్నారు.

## లెనిన్ నగర్ లో మట్టి వినాయకుల పంపిణీ



వరంగల్ సిటీ, సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి):గ్రేటర్ వరంగల్ 42 డివిజన్ పరిధి లోని లెనిన్ నగర్ లో శుక్రవారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. రాష్ట్ర పర్యావరణ, అటవీ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్ దంపతుల సహకారంతో ఈ విగ్రహాలు పంపిణీ చేస్తున్నట్లు లెనిన్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలని పూజించాలని వాసులను కోరడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో లెనిన్ నగర్ కాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నన్ను అదుకొని తగిన గుర్తింపును ఇవ్వాలి.





## హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి వన ప్రేమికుడు దైద వెంకన్న.

## యస్.టీ.జాతీయ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ కు వినతిపత్రం అందజేత.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్06(ప్రజాజ్యోతి) :మహబూబాబాద్ జిల్లా ఇందిరానగర్ కాలనీ చెందిన దైద వెంకన్న 1992 నుంచి సేవా చేస్తున్నాను.నేను 7వ తరగతి చదువుతున్నపుడు మా స్కూల్ మాస్టారు నాకు ఐదు మొక్కలు ఇచ్చి వీటిని బ్రతికిస్తే 500 బహుమతిగా ఇస్తామని చెప్పారు.వాటిని బ్రతికించాను.పాఠ్య పుస్తకాల్లో అశోకుని గురించి చదివిన తరువాత రాబోయే భావితరాల కోసం మొక్కలు నాటాలని అప్పటి నుంచే సమాజానికి నా వంతుగా కృషి చేయాలని నిర్ణయం తీసుకున్నాను.అందులో భాగంగానే పర్యావరణ పరిరక్షణ కోసమే నా జీవితం అంకితం చేసి 32 సంవత్సరాలుగా వివిధ రంగాలలో సేవలందిస్తూ గత 16 సంవత్సరాలు పూర్తి స్థాయిలో మొక్కలు నాటుతూ,నాటిన మొక్కలకు నీరు పోస్తూ బ్రతికిస్తున్నాను. ఇప్పటి వరకు 16 లక్షల మొక్కలు నాటను.దీనికే అంకితమైన నాకు ప్రభుత్వం నుండి ఏదైనా లోను గాని,నివసించడానికి ఒక ఇల్లు, కుటుంబ పోషణకు పించన్,తన పిల్లలకి గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించాలని దైద వెంకన్న తండ్రి రామచంద్రయ్య లేట్,ఇందిరానగర్ 24 వార్డు మహబూబాబాద్ లో ప్రజాహృదయం స్వచ్ఛంధ సేవా సంస్థను స్థాపించి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం దాతల సహకారంతో నావంతు కృషి చేశాను.మూడ నమ్మకాల నిర్మూలనకై,భూగర్భ జలాలను రక్షించుకోవడం కోసం ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, ప్లాస్టిక్ కవర్ల నిషేధం పై ప్రచారం చేస్తూ,ప్రజలను, విద్యార్దులను చైతన్య పరుస్తూ కార్యక్రమాలు నిర్వహించాను. 2015 నుండి తెలంగాణ జీవవైవిధ్య కమిటి సభ్యుడిగాఎన్నికై నేటికీ కొనసాగుతున్న అలాగే 2015 తెలంగాణా రాష్ట్ర జీవవైవిధ్య మండలి వారు ప్రభుత్వ ఖర్చులతో నన్ను కేరళ టూర్ కి పంపించారు.అక్కడ కొన్ని మొక్కల గురించి తెలుసుకున్నాను.తిరిగి 2023లో తెలంగాణ జీవ వైవిధ్య మండలి ఆధ్వర్యంలో అరుకు పంపించడంతో అక్కడ ఎన్నో ఆయుర్వేద ఔషధ మొక్కల గురించి తెలుసుకున్నాను.అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం గత 16 సంవత్సరాలుగా హరిత హర కార్యక్రమంలో పూర్తిస్థాయిలో పాల్గొని కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి అధికారులను,విద్యార్దులను ప్రజలను భాగస్వాములను చేసి మంత్రులు, ఎంపీ,ఎంఎల్ఏ,ఎనిమిది మంది కలెక్టర్లు,ఇద్దరు ఎస్పీ లు, డిఎస్పీ లు,అలాగే సిరిసిల్ల కలెక్టర్ కృష్ణ భాస్కర్ సార్ మరియు పద్మశ్రీ వనజీవీ రామయ్య తో కలసి మొక్కలు నాటాను కలెక్టర్ కృష్ణ భాస్కర్ నన్ను సన్మానించారు.180 రోజులు ఒక దీక్ష తీసుకొని మొక్కలు నాటాను దీని సందర్భంగా పద్మశ్రీ వనజీవీ రామయ్య ని మహబూబాబాద్ కు తీసుకొచ్చి వారితో మొక్కలు నాటించాను.అలాగే వారితో కలిసి చాలా జిల్లాలు తిరిగాను."ఫోను కొట్టు మొక్కలు పట్టు". "రాఖీ కట్టు మొక్కలు పట్టు". బుట్టలో మొక్కలు పెట్టుకొని మొక్క లొయమ్మ మొక్కలు అనుకుంటూ ప్రచారం చేస్తూ.ఉదయాన్నే దప్పు చాటింపులతో ప్రచారం చేశాను.దాతల సహకారంతో ఒక వాహనాన్ని పెట్టీ ఉదయం 6 గంటలకే నర్సరీలకు వెళ్లి మొక్కలు నేనే ఎక్కించుకొని నేనే దించుకొని ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశాను. మహబూబాబాద్ జిల్లానే కాకుండా ఖమ్మం,నల్గొండ, సూర్యాపేట,వరంగల్,పెద్దపల్లి జిల్లాలో కూడా మొక్కలు నాటను.ఇప్పటి వరకు16 లక్షలకు పైగా మొక్కలు నాటాను,ఒకే రోజు లక్ష మొక్కలు నాటీ,ఇప్పుడు నేను నాటిన మొక్కలు వృక్షాలు అయినాయి,నా కార్యక్రమాలను గుర్తించిన అప్పటి కలెక్టర్ శివలింగయ్య, డిఎఫ్ఓ కృష్ణ గౌడ్ కృషితో 15 ఆగష్టు 2018లో మంత్రి అజ్మీరా చందూలాల్,ఇద్దరు కలెక్టర్లు, ఎస్పీ చేతుల మీదగా హరిత మిత్ర అవార్డు తో పాటు,లక్ష రూపాయల రివార్డ్ బహుమతిగా ఇచ్చారు.ఈ డబ్బులు కూడా మొక్కల కోసమే ఖర్చు పెట్టాను.నేను ఇప్పటి వరకు పొందిన అవార్డులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు అవార్డులు ఇచ్చారు.తెలంగాణ రాష్ట్ర బయోడైవర్సిటీ 6 అవార్డులు ఇచ్చారు.డిప్యూటీ సిఎం కడియం శ్రీహరి 2 సార్లు సన్మానించారు.గవర్నర్ రంగరాజన్.అటవీ శాఖ మంత్రి జోగు రామన్న చేతుల మీదగా తెలంగాణా రాష్ట్ర జీవవైవిధ్య కమిటీ సభ్యుడిగా బెస్ట్ అవార్డు అందుకున్నాను. స్పీకర్ మధుసూదనచారి చేతుల మీదగా ఉత్తమ అవార్డు ఇచ్చారు. మహబూబాబాద్ మున్సిపల్ జీవ వైవిధ్య కమిటి సభ్యుడిగా మరియు మున్సిపల్ పర్యావరణ ప్రచార కార్యకర్తగా 20 సంవత్సరాలుగా కొనసాగుతున్నను.డిల్లి బృందం మహబూబాబాద్ కు వచ్చిపుడు నాసేవలను గుర్తించి మున్సిపల్ బ్రాండ్ అంబాసిడర్ సర్టిఫికెట్ ఇచ్చారు.నేను ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని రాబోయే భావితరాల కోసం నా జీవితం అంకితం చేసి కృషి చేస్తున్నాను.ఒక 5 సంవత్సరాలు దాతల సహకారంతో గడిచింది.నాకు ఇద్దరు ఆడపిల్లలు.ఒక అబ్బాయి.ఎలాంటి ఆర్భాటాలకు పోకుండా నా ముగ్గరి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తున్నాను.తమరు మంచి మనసుతో నా కార్యక్రమాల ఫైల్ ను పరిశీలించి నేను నా కుటుంబం బ్రతుకుటకు నాకు ఏదైనా లోనూ ఇప్పించి.నాకు వుండడానికి ఒక ఇల్లు.పించినీ ఇచ్చి నన్ను అదుకునట్లు అయితే నా తుది శ్వాస ఉన్నంత వరకు రాబోయే భావితరాల కోసం మొక్కలు. నాటుతూ పర్యావరణాన్ని రక్షిస్తానని ప్రార్థించారు.

# గౌడ సామాజిక వర్గానికి పెద్ద పీట వేసిన కాంగ్రెస్ అధిష్టానం

### మహేష్ కుమార్ గౌడ్ ను 4 వ పిసిసి అధ్యక్షుడి నియామకం పట్ల కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు: వేముల సాంబయ్య గౌడ్



నర్సంపేట/ప్రజాజ్యోతి:తెలంగాణ రా ష్ట్ర పీ సీసీ అధ్యక్షుడిగా మహేష్ కు మార్ గౌడ్ ను ఏఐసీసీ ఎంపిక చేసి ఎనందుకు కాంగ్రెస్ పా ర్టీ అధిష్టా నానికి కృతజ్ఞతలు అభివందనాలు తె లియచేసారు నర్సంపేట మున్సిపా లి టీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్.ఈరోజు కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణ రాష్ట్ర నాల్గవ పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కు మార్ గౌడ్ నియమించడంపై వారు ఒక ప్రక టన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గౌడ సామా జిక వర్గాన్ని గుర్తించి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పా ర్లమెంటు సభ్యులు ఇండియా కూటమి అధ్యక్షురాలు సోనియా గాంధీ,పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ పక్ష నేత పార్లమెంటు సభ్యులు రాహుల్ గాంధీ తెలంగాణలో గౌడ సామాజివర్గానికి పెద్దపీట వేసి ప్రత్యేకంగా గుర్తించినందుకు గాను వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, మహేష్ కుమార్ గౌడ్ నిబద్ధతగల పార్టీ కార్యకర్తగా విద్యార్థి సంఘం నాయకుడిగా కొనసాగి నేడు పిసిసి అధ్యక్షుడిగా ఎదగడం వారి నిబద్ధతకు నిదర్శనం అని వారికి ఈ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు వారికి పీసీసీ అధ్యక్ష పదవి ఇప్పించడంలో పూర్తిస్థాయిలో సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, అన్నారు.

# ఏకశిల ఏంజిల్స్ పాఠశాలలో వైభవంగా ముందస్తు వినాయక చవితి వేడుకలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 06(ప్రజాజ్యోతి) :స్థానిక ఏకశిల ఏంజిల్స్ పాఠశాలలో అంగ రంగ వైభవంగా ముందస్తు వినయక చవితి వేడుకలను జరుపుకోవడం జ రిగింది .విద్యార్థిని విద్యార్థులు రేగడి మట్టి తెచ్చి చక్కనైన గణపతి విగ్రహా లను చేసి అందరిని ఆకట్టుకోవడం జరిగింది . ఈ సందర్భంగా పాఠశా ల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వినాయ క చవితి భారతీయుల అతిముఖ్య మైన పండుగలలో ఇది ఒక పండగ. పార్వతి, పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితిగా జరుపుకుంటారని తెలిపి, అ ందరికి వినాయక చవితి శుభాకాం క్షలు తెలియజేయడం జరిగింది .అదే విధంగా వినాయకుని మట్టి విగ్ర హాలు తయారుచేసిన విద్యార్థులను అభినందించారు.అలాగే పర్యావరణాన్ని కాపాడుకొనేటందుకు మట్టి గణపతిని పూజిస్తే పర్యావరణానికి మేలు చేసినట్లు అవుతుందని వివరిం చారు కృత్రిమ రంగులు వాడిన వినాయకులను పూజించి అటు తర్వాత వాటిని నిమజ్జనం చేయడం వల్ల నీరు కలుషితమై పర్యావరణానికి






ముప్పు వాటిల్లుతుందని , అందుకే అందరు మట్టి విగ్రహాలను పూజించాలని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కే .రమేష్ రెడ్డి ఇన్చార్జిలు మయూరి , ఐస్లీన్ మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

# మట్టి గణపతితో పర్యావరణాన్ని కాపాడుదాం..

జనగామ జిల్లా సెప్టెంబర్ 05(ప్రజాజ్యోతి ):- జనగామ జిల్లా కేంద్రంలోని స్థానిక బస్టాండ్ చౌరస్తాలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని బతుకమ్మ కుంట వాకింగ్ అధ్యక్షులు బైరి వెంకటేశ్వర్లు భక్తులకు పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టితో తయారు చేసిన గణపతిని పూజించాలన్నారు. మట్టి గణపతితో వినాయక చవితి విశిష్టతను పెంచేలా మనమందరం సమిష్టిగా కృషి చేయాలని, సహజ రంగులతో తయారు చేసిన మట్టి వినాయకుల విగ్రహాలను పూజించాలన్నారు. కృత్రిమంగా లభించే ప్లాస్టర్ ఆఫ్ పారీస్ లో జిప్సం, గంధకం, మెగ్నీషియం వంటి హానికర రసాయనాల వలన పర్యావరణానికి హానికరమని, హానికర రసాయనాలతో తయారు చేసిన



గణపతిని నిమర్జనం చేయడం వలన జలవనరులు కాలుష్యానికి గురికావడం జరుగుతుందని, వీటి వలన జల వనరుల నాణ్యత తగ్గడంతో పాటు వృక్ష, జంతు జీవాలపై ప్రభావం కలుగుతుందన్నారు.


# పర్యావరణ హితమే మన పండుగల పరమార్థం..



**- ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి**

హన్మకొండ, సెప్టెంబర్06:పర్యావరణ హితమే మన పండుగల పరమార్థం అని ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి అన్నారు.వినాయక చవితి ఉత్సవాలకు దేశం యావత్తు సిద్ధమవుతున్న సందర్భంగా పండుగలు, సంప్రదాయల పరిరక్షణతో పాటు, సామాజిక బాధ్యతను కూడా తీసుకోవాలనే సదుద్దేశంతో, కె.యు.సి రోడ్ హన్మకొండలో గల ఏకశిల హై స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు బాల గణేశ అవతారాలుగా ముస్తాబై వచ్చి, అందమైన మట్టి వినాయకులను తయారు చేసి, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులకు, తల్లి దండ్రులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మట్టి వినాయకులను తయారుచేసిన విద్యార్థులను అభినందించారు. ప్రకృతిలో మమేకమవుతూ, ప్రకృతి శక్తులను ఆరాధించడం మన భారతీయ సంస్కృతి గొప్పదనం. కాబట్టి వినాయక ఉత్సవాల్లో పర్యావరణ కాలుష్యానికి కారణమయ్యే, ప్రజలకు, మూగ జీవాలకు ఇబ్బందులను సృష్టించే పద్ధతులను పక్కన పెట్టి, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన కృత్రిమ విగ్రహాలను కాకుండా సహజ సిద్ధంగా, స్వచ్ఛమైన మట్టితో తయారుచేసిన వినాయకులను పూజించాలని, పర్యావరణానికి ప్రాధ్యాన్యం ఇవ్వాలని సూచించి అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏకశిల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి , ప్రిన్సిపాల్ బేతి శైలజారెడ్డి , ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బైరు మల్లయ్య స్ఫూర్తితో కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడుదాం



**టీ . కేజీక్స్**

జనగామ జిల్లా సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి ):-తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, కల్లు గీత కార్మిక సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు బైరు మల్లయ్య 4 వ వర్ధంతి ఈరోజు జనగామ జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల కార్యాలయంలో కే జీ కే ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి పాల్గొని బైరు మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బైరు మల్లయ్య కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడని కొనియాడారు. దున్నే వానికి భూమి గీచేవానికే చెట్టు నినాదంతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్నారని అన్నారు. వేలం పాటల విధానం రద్దు, సొసైటీల ఏర్పాటు ఎక్సిగ్రేషియా, పెన్షన్ తదితర హక్కులు వారి హయాంలోనే సాధించబడ్డాయి అన్నారు. నేటికీ గీత కార్మికులు వృత్తిని నమ్ముకుని లక్షలాది మంది జీవిస్తున్నారనివారి ఉపాధి మెరుగుపరిచే విధంగా మరియు వారి సమస్యల పరిష్కారం కోసం కల్లుగీత కార్మిక సంఘం వారి స్ఫూర్తితో పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు మార్క ఉపేందర్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమా, కే జీ కే ఎస్ నాయకులు తాళ్లపల్లి శివరాం గౌడ్ తాళ్లపల్లి నర్సయ్య గౌడ్ పోతుకునూరి ఉపేందర్,పల్లెర్ల లలిత, కళ్యాణి ,బూడిద అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్ట పోయిన ప్రతి రైతుకు పరిహారం అందించాలి..

## - - క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలి

## - - ఏ ఒక్కరైతు కూడా నష్టపోవద్దు



హన్మకొండ,సెప్టెంబర్ 6(ప్రజా జ్యోతి): హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని పలు గ్రామాలలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్ట పోయిన రైతులకు పరిహారం పక్కాగా అందేలా చూడాలని రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ మండలంలో ఏ ఒక్క రైతు కూడా నష్ట పోవొద్దు అని, పంట నష్ట పోయిన ప్రతి ఒక్క రైతు కు 10వేల రూపాయల పరిహారం అందేలా చూడాలని, ఎక్కడ నష్టం జరిగిందో గుర్తించి క్షేత్ర స్థాయి లో పర్యటించి ప్రభుత్వం కు నివేదిక ఇవ్వాలని సూచించారు..పంట నష్ట పోయిన ఏ ఒక్క రైతు కు నష్టం జరగొద్దని చెప్పారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా రైతులు మండల రైతులు గ్రామాల రైతులకు ప్రభుత్వం తగు న్యాయం చేయాలని కోరారు.

# ఈరోజు మట్టి గణపతి విగ్రహాల తయారీ పోటీలను నిర్వహించారులి



జనగామ జిల్లా సెప్టెంబర్ 05(ప్రజాజ్యోతి ):- స్థానిక సెయింట్ మేరీస్ నెహ్రూ పార్క్ పాఠశాలలో ముందస్తుగా ఈరోజు మట్టి గణపతి విగ్రహాల తయారీ పోటీలను నిర్వహించారు.. ఆ పోటీల్లో దాదాపుగా 450 మంది విద్యార్థులు పాల్గొన్నారు... ఈ కార్యక్రమంలో అనేక రకాల మట్టి గణపతి విగ్రహాలను తయారు చేసి అందరినీ అబ్బురపరచారు.......దీనిలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసాని శ్రీధర్ రెడ్డి , ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# వినాయక చవితి పండుగ వేళ జాగ్రత్త

**- మట్వాడ సిఐ తుమ్మ గోపి**



వరంగల్ సిటీ, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి) : వినాయక చవితి పర్వదినం సందర్భంగా ప్రజలందరూ బజారులో పూజా సామాగ్రి, ఇతర వస్తువులు కొనుగోలు చేస్తుంటారు. ఇదే అదునుగా భావించి జేబుదొంగలు తమ చేతివాటం ప్రదర్శించే అవకాశం ఉందని, కావున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మట్వాడ సిఐ టి గోపి కోరారు. కొనుగోళ్ల హడావుడిలో ఉన్నప్పుడు ముఖ్యంగా జేబులోని సెల్ ఫోన్, పర్సులు దొంగిలించే అవకాశం ఉందని తెలిపారు. అలాగే శని, ఆదివారములు సెలవు దినాలు కావున ప్రయాణాలు చేసేవారు ఆటో, బస్సులు ఎక్కి దిగేటప్పుడు తమ యొక్క హ్యాండ్ బ్యాగులు, సెల్ ఫోన్లు జాగ్రత్తగా ఉంచుకోవాలని ప్రజలను కోరారు. పక్కనే ఉంటూ మీతో మాటలు కలిపి మీకు తెలియకుండానే దొంగతనాలు చేసే అవకాశం ఉందని అన్నారు. కావున ప్రజలందరూ తమ వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని, ఆనందంగా వినాయక చవితి పండుగను జరుపుకోవాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

# మట్టి వినాయకులను పంపిణీ చేసిన సీఐ మల్లయ్య



వరంగల్ సిటీ, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి) : పర్యావరణ పరిరక్షణ కొరకు మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజించాలని మిల్స్ కాలనీ సీఐ మల్లయ్య ప్రజలను కోరారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి, స్టేషన్ కి వచ్చి న ఫిర్యాదుదారులకు మట్టి గణపతి విగ్రహాలను అందించారు. ఈ సందర్భంగా సిఐ మల్లయ్య మాట్లాడుతూ గణపతి విగ్రహాలను మండపాలలో ప్రతిష్టించే యూత్ సభ్యులు, ప్రజలు సరైన జాగ్రత్తలు పాటించాలని కోరారు. గణపతి మండపాల నిర్వాహకులు పోలీసు అనుమతి పొంది క్రమశిక్షణ, భక్తిశ్రద్ధలతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా గణపతి నవరాత్రులు జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు స్టేషన్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుల నిమజ్జనంతో ప్రకృతిని రక్షించుకుందాం




పాలకుర్తి సెప్టెంబర్ 06( ప్రజా జ్యోతి) : కృత్రిమ రంగులతో, కెమికల్స్ లేకుండా స్వచ్ఛమైన మట్టితో వినాయకులను పూజించి చెరువులలో నిమజ్జనం చేయడం తో ప్రకృతి ని రక్షించుకోవచ్చని సుధా టెక్నో స్కూల్ సౌజన్యంతో అంతర్జాతీయ ఆర్యవైశ్య సంఘం (ఐవిఎఫ్) మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం 400 మట్టి వినాయకులను ఆల్ ఇన్ వన్ సూపర్ మార్కెట్ వద్ద ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండల అధ్యక్షులు బిజ్జాల సోమన్న, జిల్లా నాయకులు రాపాక విజయ్ తెలిపారు. ప్రజలు సహకరిస్తే ప్రతి సంవత్సరం మట్టి వినాయకుల ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మారం శ్రీనివాస్, అల్లాడి వెంకటేశ్వర్లు, రాపాక ఉదయ్, రాపాక వెంకటేష్, మారం రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పి డి ఎస్ బియ్యం పట్టివేత

చిట్యాల (ప్రజాజ్యోతి )సెప్టెంబర్ 6 :,మండలం లోని జడలపేట, ఒడితల ప్రాంతం లో శుక్రవారం వాహన తనిఖీ చేస్తుండగా అశోక్ లీలాండ్ వాహనంలో జమ్మికుంట మండలం కోరేపల్లి నుండి మహారాష్ట్ర కు అక్రమంగా తరలిస్తున్న 69 క్వింటాల పి డి ఎస్ బియ్యం పట్టుకొని డ్రైవర్ లు నూనె సదానందం, కానుగుల నరేష్ కక్కెర్ల సదానందం లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ శ్రవణ్ కుమార్ తెలిపారు

# “మహిళల భద్రతే షీ టీమ్ లక్ష్యం”







మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 06(ప్రజాజ్యోతి) : నూతన చట్టాలు, సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని మహబూబాబాద్ షీ టీం ఎస్ఐ సునంద సూచించారు.జె ఎన్ టి యు, మహబూబాబాద్ నందు షీ టీం భరోసా మరియు యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ ఇన్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో నూతన చట్టాలు నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించినారు. ఈ సందర్భంగా షీ టీమ్ ఎస్ఐ సునంద మాట్లాడుతూ మహిళలు బాలికలపై జరుగుతున్న లైంగిక దాడులను అరికట్టాలని అన్నారు. సోషల్ మీడియా వినియోగంలో తగు జాగ్రత్తలు వహించాలని చెప్పారు సైబర్ నేరానికి గురైనట్లు గ్రహిస్తే వెంటనే 1930 నెంబర్ కి కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. మీకు ఎలాంటి ఆపద కలిగిన డయల్ 100 సేవలను వినియోగి ంచుకోవాలని కోరారు. మహిళల ప్రయాణ సమయంలో ఆపద ఎదురైనపుడు టి-సేఫ్ ఆప్ వినియోగించుకోవాలి.మహిళలకు గాని విద్యార్థులకు గాని ఆపదలో ఉన్నప్పుడు షీ టీం నెంబర్ అయినటువంటి 8712656 935, 7901142009 నెంబర్లకు నెంబర్లకు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జె ఎన్ టి యు, ప్రిన్సిపాల్ శ్రీ . బలరాం నాయక్ మరియు వారి అధ్యాపక సిబ్బంది షీ టీం స్టాఫ్ అరుణ, కిరణ్మయి, భరోసా సెంటర్ నుండి జయశ్రీ మరియు రేణుక, ఏ హెచ్ టి యు యూనిట్ ఉమెన్ పి సి సుప్రజా పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను ఆదుకున్న బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ వక్కంతుల అప్పారావు...

## అమ్మ నేను ఉన్నానంటూ గుగులోత్ మంగికి ఆర్థిక సహాయం: బ్రిలియంట్ స్కూల్ విద్యార్థుల ప్రోత్సాహంతో పొంగిపోయిన మేనేజ్మెంట్



సిరోల్ సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి)..: సిరోలు మండల కేంద్రంలోని దుబ్బ గడ్డ తండాలలో ఇటీవల వర్షాలు బీభత్సం వల్ల నష్టపోయిన బాధితులకు డోర్నకల్ బ్రిలియంట్ కరస్పాండెంట్ వక్కంతుల అప్పారావు బియ్యం నిత్యవసర సరుకులు బుక్స్ దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరదలు బీభత్సం సృష్టించడంతో తెలంగాణ రాష్ట్రాన్ని అతలకుతలం చేసిన ఈ వర్షాల విపత్తు వలన పొలాలు రోడ్లు ఇండ్లు ప్రధాన వ్యవస్థ డోర్నకల్ నియోజకవర్గంలో కోట్లల్లో అపారమైన నష్టం జరిగిందన్నారు. గ్రామాల్లో వర్షాలతో ఇల్లు,పంట పొలాల్లో ఇసుకమెటలు వేయడం వల్ల పంటలు పండించుకోవడానికి వర్షాలతో శిథిలమైన ఇంట్లో ఉండడం చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్నాయని అన్నారు దుబ్బగడ్డ తండా గ్రామంలో 50 మంది బాధితులకు విద్యార్థులు బాధ్యతగా ప్రతి ఇంటికి తిరుగుతూ వారి బాధలు తెలుసుకుంటూ సరుకులు అందజేసినారు. ఎవరు కూడా అధైర్య పడకూడదని ప్రకృతి వైపరీత్యాల వల్ల ఇలాంటి సంఘటనలు రావడం చాలా దురదృష్టకరమనివరదల్లో సర్వం కోల్పోయి సహాయం కోసం ఎదురుచూస్తున్న బాధితులను అందర్నీ ఆదుకోవడం మనందరి బాధ్యత అన్నారు. రూపాయి రూపాయి పోగు చేసుకుని కొనుక్కున్న వస్తువులన్నీ కళ్ళముందే నీటిపాలు అయ్యాయని వరద బాధితుల మాటలు వింటుంటే గుండె తరుక్కుపోతుంది అని, బాధితులతో కలిసి మాట్లాడి వారిని ఓదార్చారు. అనంతరం వరదల్లో పూర్తిగా గుగులోత్ మంగి ఇల్లు నేలమట్టం కావడంతో చిన్నారులతో బిక్కుబిక్కుమంటున్న వారి కుటుంబాన్ని గ్రహించిన కరస్పాండెంట్ విద్యార్థులు మనీ బ్యాంక్ ద్వారా దాచుకున్న 5వేల రూపాయలను బాధిత కుటుంబానికి అందజేసి మానవతాన్ని చాటుకున్నారు, ఈ కార్యక్రమంలోఎంపీఓ మున్వర్ బేగ్, సెక్రెటరీ చంద్రయ్య, లైన్స్ క్లబ్ అధ్యక్షులు మధు కుమార్, విత్తనాల సుధాకర్, ప్రిన్సిపాల్ అప్సర్ బేగం, శ్రీనివాస్ చిట్టిబాబు, బద్రు, శ్రావణ్, టీచర్స్, ఉష, సాహితి, విజయమని, రమ్య, వైష్ణవి, విద్యార్థులు తదితరు పాల్గొన్నారు.

# చిట్టి చేతుల్లో మట్టి గణపతులు

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న లిటిల్ మైండ్ పాఠశాల విద్యార్థులు



డోర్నకల్ సెప్టెంబర్ 06(ప్రజాజ్యోతి) : మహబూబాద్ జిల్లా డోర్నకల్ మండలం లిటిల్ మైండ్ పాఠశాలలో అంగరంగ వైభవంగా ముందస్తు వినయక చవితి వేడుకలను జరుపుకున్నారు .విద్యార్థిని విద్యార్థులు రేగడి మట్టి తెచ్చి చక్కనైన గణపతి విగ్రహాలను చేసి అందరిని ఆకట్టుకోవడం జరిగింది . ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గోగుల మల్సూర్ ప్రిన్సిపాల్ మహేశ్వరి మాట్లాడుతూ వినాయక చవితి భారతీయుల అతిముఖ్యమైన పండుగలలో ఇది ఒక పండగ. పార్వతి, పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితిగా జరుపుకుంటారని తెలిపి, అందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది .అదేవిధంగా వినాయకుని మట్టి విగ్రహాలు తయారుచేసిన విద్యార్థులను అభినందించారు.అలాగే పర్యావరణాన్ని కాపాడుకొనేటందుకు మట్టి గణపతిని పూజిస్తే పర్యావరణానికి మేలు చేసినట్లు అవుతుందని వివరించారు కృత్రిమ రంగులు వాడిన వినాయకులను పూజించి అటు తర్వాత వాటిని నిమజ్జనం చేయడం వల్ల నీరు కలుషితమై పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని , అందుకే అందరు మట్టి విగ్రహాలను పూజించాలని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో శాంతి, స్వరూప,భవాని,భాగ్యలక్ష్మి, కవిత,శ్రీలత,రోజా,సుభద్ర తదితరులు పాల్గొన్నారు

## వరంగల్ -2 బ్రాంచిలో ఎల్ఐసి వారోత్సవాల ముగింపు సమావేశం




వరంగల్ సిటీ, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి) :లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) 68 వసంతల ముగింపు వారోత్సవాలు నగరం లోని వరంగల్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ బ్రాంచి(వరంగల్ -2) కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం వారోత్సవాల ముగింపు సమావేశం బ్రాంచ్ ఆవరణలో నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ బ్రాంచి మేనేజర్ బి హనుమంత మాట్లాడుతూ భారత దేశములో ప్రజాదరణ పొందిన అతిపెద్ద ఇన్సూరెన్స్ కంపెనీ ఎల్ఐసి అని, మన దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. ఎల్ఐసి పాలసీ దారులకు 68 సంవత్సరాలుగా నిరాటంకంగా సేవలం దిస్తూ కోట్లాది కుటుంబాలకు అండగా నిలుస్తుందని తెలిపారు. వారోత్సవాలలో భాగంగా సెప్టెంబర్ 5వ తేదీన గురు దివస్ కార్యక్రమంలో భాగంగా ఏజెంట్లు అందరూ తమ వికాసధికారులందరినీ సన్మా నించారు. 6వ తేదీన ఏజెంట్స్ డే లో భాగంగా క్విజ్ పోటీలు నిర్వ హించారు. వీటిలో గెలుపొందిన ఏజెంట్లకు బహుమతుల ప్రధానం చేశా రు. ఇట్టి ముగింపు సమావేశంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ సి సుధాకర్, అధికారులు వేణుమాధవ్, రవీందర్, గీత ఇతర అధికారులు మరియు వికాస అధికారి లింగమూర్తి, ఏజెంట్ల యూనియన్ నాయకులు రాజా శ్రీనివాసరావు, రాజిరెడ్డి, రఘునా రెడ్డి, ఆవునూరి కుమారస్వామి, శ్రీనివాస్ మరియు ఏజెంట్లు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పేదలకు వరం



### ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట వేయాలి

డోర్నకల్ సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి)...డోర్నకల్ మున్సిపల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు కాల సుమేర్ చంద్ జైన్, సుశీల్ జైన్, యువజన నాయకులు దాసరి నాని, షేక్ పాషా, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు శుక్రవారం యాదవ నగర్, పాత డోర్నకల్ లో ఎంఆర్ఎఫ్ చెక్కులను ప్రతి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరపున బాధ్యతగా నేరుగా ఆర్థిక సాయం అందుతుందని వారు తెలిపారు.ఈ సందర్భంగా లబ్దిదారులు డాక్టర్ రామచంద్రనాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## చవితి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి.

### - మండల ప్రజలకు తెలియజేసిన అధికారులు.



వెంకటాపురం సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి) :ములుగు జిల్లా వెంకటాపురం మండలం శుక్రవారం జిల్లా ఉన్నతాధి కారుల ఆదేశాలతో రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మీరాజయ్య 16న జరగబోయే వినాయక నిమజ్జనం ఏర్పాట్లకు సంబంధించి అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు పత్రికలకు తెలియజేసిన వివరాల ప్రకారం శనివారం నుండి మండల వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా ఉత్సవ కమిటీ వారు తప్పనిసరిగా పోలీస్,విద్యుత్ శాఖల నుండి నిబంధనల ప్రకారం అనుమతులు పొందాలని సూచించారు.వినాయక చవితి మొదటి రోజు నుండి నిమజ్జనం వరకు నవరాత్రులు ఉత్సవ కమిటీలు తగు జాగ్రత్తలు పాటించాల నిఅన్నారు.అధికారుల ఆదేశాలను ఎవరు అతిక్రమించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో సిఐ బండారి.కుమార్,ఎస్సై కె తిరుపతిరావు,డిప్యూటీ తహశీల్దార్ మహేందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేంద్రప్రసాద్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లయ్య,విద్యుత్ శాఖ అధికారులు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి



సి ఐ మహేందర్ రెడ్డి

పాలకుర్తి సెప్టెంబర్ 06 ( ప్రజా జ్యోతి ) : గణేష్ నవరాత్రి ఉత్సవాలను గొడవలు లేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని సి ఐ మహేందర్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన గణేష్ నిమజ్జన నిర్వాహకుల సమావేశంలో సీఐ మహేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గణేష్ మండపాలకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, కరెంటు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండపాల వద్ద నీళ్ల భకెట్. ఇసుక దబ్బాలు అందుబాటులో ఉంచు కోవాలన్నారు.గణేష్ మండపాలలో భక్తి పాటలను వినియోగించాలని, రాత్రి వేళలలో తప్పనిసరిగా ఒకరు ఉండే విధంగా చూసు కోవాలన్నారు. నిమజ్జనాలకు ఒకరోజు ముందే పోలీస్ స్టేషన్ లో తెలపాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ సాయి ప్రసన్నకుమార్. ఎస్ఐ లింగారెడ్డి పోలీస్ సిబ్బంది గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## టి పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ను నియమించిన రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు...

### తాళ్లూరి గంగాధర్



డోర్నకల్ సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి)...బిసి గౌడ సామాజిక వర్గానికి చెందిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను టి పిసిసి అధ్యక్షుడిగా నియమించిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీకి ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు మండల కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి గంగాధర్ ప్రజా జ్యోతి పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ ను శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకుడిగా, వివాద రహితుడుగా పేరున్న మహేష్ కుమార్ గౌడ్ నియామకం హర్షనీయమన్నారు. ఇందుకు సహకరించిన తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర వ్యాప్త బీసీ సంఘాలకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తాళ్లూరి గంగాధర్ తెలిపారు.

## టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు ఆర్థిక శుభాకాంక్షలు....




**తవుటం రవీందర్.**

హనుమకొండ, కమలాపూర్, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి): సామాన్య కాంగ్రెస్ కార్యకర్తగా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడిగా, ఎమ్మెల్సీగా, ప్రస్తుతం టీపీసీసీ అధ్యక్షునిగా ఎన్నికవ్వడం అది కూడా బీసీ సామాజిక వర్గం నుండి ఎంతో సంతోషించే అంశమని.బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను టిపిసిసి అధ్యక్షుడిగా నియమించిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు.కాంగ్రెస్ నాయకులు టి పి సి సి ఓ బి సి కోఆర్డినేటర్ తవుటమ్ రవీందర్ పత్రిక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకు డిగా, వివాద రహితుడుగా పేరున్న మహేష్ కుమార్ గౌడ్ నియామకం హర్షినీయమన్నారు. ఇందుకు సహకరించిన తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి మరియు కాంగ్రెస్ పార్టీ ప్రముఖులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తవుటం రవీందర్ తెలిపారు.

## ప్రజావాణికి 570 దరఖాస్తులు


**హైదరాబాద్ :** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 570 దరఖాస్తులు అందాయి. ఎస్సీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 268, మైనారిటీ వెల్ఫేర్ కు సంబంధించి 77, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 57, పంచాయతి రాజ్ మరియు గ్రామీణాభివృద్ది శాఖ కు సంబంధించి 47, విద్యుత్ శాఖ కు సంబంధించి 28, ఇతర శాఖలకు సంబంధించి 93 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం

**సిద్దిపేట :** మట్టితో చేసిన గణపతి ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని రక్షించాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి జిల్లా ప్రజలకు సూచించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాల యల సముదాయంలోని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం రామచంద్ర పురం వారి ఆధ్వర్యంలో జిల్లాలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల వితరణ కార్యక్రమంలో భాగంగా ముందుగా కలెక్టర్ చాంబర్ లో మట్టి గణపతి ప్రతిమను కాలుష్య నియంత్రణ మండలి అసిస్టెంట్ డైరెక్టర్ గౌతమి జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. వినాయక చవితి సందర్భంగా మట్టితో చేసిన గణపతి ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని రక్షించాలని జిల్లా ప్రజలందరికీ తెలిపారు. మట్టి గణపతులను ప్రతిష్టిస్తే తద్వారా చెరువులు, నీటి వనరులు కలుషితం కావని పర్యావరణాన్ని కాపాడాలని పకృతి సిద్ధమైన సహజ రంగులను మాత్రమే ఉపయోగించాలి. జిల్లాలో సుమారుగా 2500 మట్టి గణపతి విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేస్తున్న కాలుష్య నియంత్రణ మండలి అధికారులను అభినందించారు.

# జర్నలిస్టును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ..

హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 06, ప్రజా జ్యోతి.:పరకాల పట్టణంలో శుక్రవారం పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా పట్టణంలో ఇటీవలే వివిధ కారణాలతో మృతిచెందిన రాజీపేట గ్రామానికి చెందిన జర్నలిస్టు గువ్వ రాజేష్ తండ్రి గువ్వ రాములు, బిఆర్ఎస్ యువజన నాయకులు బొచ్చు బాబురావు తండ్రి బొచ్చు రాజయ్య కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో కౌన్సిలర్ల, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.



# ఘనంగా కుడా ఛైర్మన్ పుట్టిన రోజు వేడుకలు..





హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 06, ప్రజా జ్యోతి.: ఇనగాల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు ఇనగాల యువసేన ఆధ్వర్యంలో కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి 55వ పుట్టిన రోజు వేడుకలను సుబేదారిలోని ఇండియన్ రెడ్ క్రాస్ కార్యాలయంలో నిర్వహించి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో సుమారు 200 మంది అభిమానులు రక్తదానం చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులైన శ్రీమతి ఇనగాల అవంతి రెడ్డి, డా.పాఖాల్ వివేకానంద రెడ్డి, డా. అనీష్ రెడ్డి భీమిడి, డా.పాఖాల్ సాకేత్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకులో చికిత్స పొందుతున్న బాధితులను పరిశీలించి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా హనుమకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో 300 మంది పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ మరియు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత...

**దాదాపు 71 వేల విలువ గల పిడిఎస్ బియ్యం పట్టివేత..**



హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 06, ప్రజా జ్యోతి.: ప్రభుత్వం పేదల కొరకు ఉచితంగా పంపిణీ చేస్తున్న కొందరు అక్రమార్కులు అక్రమంగా నిల్వ ఉంచి, తరలిస్తున్నారని పక్క సమాచారం మేరకు, వాటిని అరికట్టుటకు కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా అదేశాలతో, టాస్క్ఫోర్స్ ఏ సి పి మధుసూదన్ ఆధ్వర్యంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో టాస్క్ఫోర్స్ సిబ్బంది అంతటా నిఘా ఉంచి శుక్రవారం మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని వేరు వేరు గ్రామాలలో తక్కువ ధరకు పిడిఎస్ బియ్యం కొనుగోలు చేసి కోళ్ళ ఫారంలో నిల్వ ఉంచారనే సమాచారంతో మడికొండ పోలీసుల సహాయంతో కోళ్ళ ఫారం యజమాని నెమరుగొమ్ముల యుగేందర్ రావు తండ్రి వీరసేనరావు (64)అమ్మవారిపేట, కాజీపేట ను సుమారు 71,500/- రూపాయల విలువ గల 27.5 క్వింటాల పిడిఎస్ బియ్యంతో అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం మడికొండ పోలీసులకు అప్పగించడం జరిగింది. ఈ దాడులలో టాస్క్ఫోర్స్ ఏ సి పి మధుసూదన్, ఇన్స్పెక్టర్ ఎస్.రవికుమార్, ఆర్ ఎస్.ఐ శరత్, టాస్క్ఫోర్స్ సిబ్బంది, మడికొండ ఎస్.ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**జగిత్యాల సిడిపిఓ మమత**

**జగిత్యాల :** సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా గర్భవతులు, బాలింతలు, పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని జగిత్యాల సిడిపిఓ మమత అన్నారు. పోషణ మాసం సందర్భంగా శుక్రవారం పలు అంగన్వాడీ కేంద్రాలలో పోషకాహార ప్రదర్శన, ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని గాంధీనగర్ అర్బన్ హెల్త్ సెంటర్, గణేష్ నగర్ అంగన్వాడీ కేంద్రాలలో సిడిపిఓ మమత ఆధ్వర్యంలో పోషకాహార ప్రదర్శన ఏర్పాటు చేసి తల్లులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు,తల్లులు, పిల్లలు తీసుకోవాల్సిన ఆహారాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, బాలామృతము ప్లస్, కోడిగుడ్ల ప్రాముఖ్యతను వివరించారు.రోజువారి ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు,పాలు, పండ్లు, బాలామృతం, బాలామృతం ప్లస్సు, ఉడికించిన గుడ్డు తప్పనిసరిగా అందరూ తీసుకోవాలని కోరారు. పిల్లల పెరుగుదల పర్యవేక్షణ గూర్చి తల్లులకు అవగాహన కలిగించారు. పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.కాచి చల్లార్చిన నీరు త్రాగాలని తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బేటి బచావో బేటి పడావో స్కీమ్స్, ఆడపిల్లలు, మహిళల రక్షణ,సఖి 181 గూర్చి, మహిళ సాధికారిక సిబ్బంది తల్లులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్టు గౌతమి, స్వప్న,హేమశ్రీ అంగన్వాడీ టీచర్స్ కే. అరుణ, పి.అరుణ ఆశా వర్కర్, గర్భవతులు, బాలింతలు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు